ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
బుధవారం 06, మార్చి 2024 16 పేజీలు

## బౌద్ధస్థూపానికి విశ్వవ్యాప్త ప్రాచుర్యం కల్పించాలి

-పర్యాటకంగా అభివృద్ధి పర్చాలి
-అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు
-విద్య,వైద్యకు అధిక ప్రాధాన్యం
-మంత్రి పొంగులేటి



16వ పేజీలో...

# రైతుల నెత్తిన.. ఇండస్ట్రీయల్ జోన్



### రూ.కోట్లవిలువైన భూములకు సర్కార్ టోకరా

- అశ్వారావుపేట-ఊట్లపల్లి రోడ్‌లో మాస్టర్‌ప్లాన్
- కొన్ని ఇళ్ళస్థలాలు ఆ పరిధిలోనే ఉన్నాయి
- గృహ నిర్మాణాలకు అనుమతులు అసాధ్యం
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం

అశ్వారావుపేట-ప్రభాతవార్త
గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక ప్రధాన పట్టణాల చుట్టూ "మాస్టర్ ప్లాన్" పేరుతో భవిష్యత్ పారిశ్రామికీకరణకు స్థలాలను రిజర్వ్‌చేసి పెట్టింది. 2014లో స్టేట్‌బైఫే రికేషన్ అయ్యాక

2 లో..



2 లో..

# నీటి ఎద్దడి మాట... రాకూడదు

- జలాశయాల్లో నీటిని నిల్వచేయాలి
- 4నెలలకు సరిపడిన తాగునీరు అందుబాటులో ఉండాలి
- అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల

ఖమ్మం మార్చి 05, ప్రభాతవార్త:
ఖమ్మం ఉమ్మడి జిల్లాలో నీటిఎద్దడి అనే మాట రాకూడదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జలాశయాల్లో నాలుగు నెలలకు సరిపడిన నీటిని నిల్వ చేయాలని, ఈ వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పిగౌతమ్‌తో కలిసి జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు చేపట్టవలసిన ముందస్తు చర్యలపై రెవిన్యూ,ఇరిగేషన్,పబ్లిక్ హెల్త్,మిషన్ భగీరథ, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

2వ పేజీలో...



లహరి ఏసి బస్సులను ప్రారంభించిన మంత్రి తుమ్మల

9వ పేజీలో...

# మళ్లీ ఎల్ఆర్ఎస్.. గొడవ..!

2వ పేజీలో...

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : ఎల్ఆర్ఎస్ అనే పథకం అచ్చంగా సర్కారు ఖజానాలో కాసులు నింపడానికి కేసిఆర్ తెచ్చిన పథకం... దీనిని నిలిపివేయాలంటూ అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఆందోళన చేసింది... ఒక విధంగా కాంగ్రెస్ దెబ్బకు ఎల్ఆర్ఎస్ స్కీం కొంతకాలం ఆగిపోయింది కూడా... కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అదే స్కీమును అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది... ఇది వరకు రూ.10,000చెల్లించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ చేయించుకోమన్నారు... ఇందుకోసం ఈనెల ఆఖరి గడువు కూడా ఇచ్చారు.... అయితే ఇప్పుడు ఎల్ఆర్ఎస్ కట్టవద్దని బిఆర్ఎస్ పిలుపునిచ్చింది... గతంలో వద్దన్న కాంగ్రెస్ ఇప్పుడు ఎలా వసూలు చేస్తుందంటూ నిలదీస్తోంది..



- కట్టమంటున్న కాంగ్రెస్ సర్కార్
- ఆందోళనకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్
- ఇష్టంలేకున్నా కష్టంగా కడుతున్న లబ్దిదారులు

# నియంతా..? అధికారా?

చింతకాని, ప్రభాతవార్త : కుటుంబంలో కుమారుడికి బాధ వస్తే కుటుంబ యాజమానికి చెప్పుకుంటే కొంత ఓదార్పు ఆ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తుంది. కాని పరిష్కరించవలసిన యాజమానుడే కుమారుడికి సమస్యలు సృష్టిస్తే ఇంకెవరికి చెప్పుకో వాలి అనే తరహాలో మండల పరిషత్ కార్యాలయంలో ఓ అధికారి తన కిందస్థాయి అధికారులపై జులుం ప్రదర్శిస్తూ నియంతలా వ్యవహరిస్తున్న తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

- నేనే మోనార్కుని.. నన్ను ఎవరూ ఏమీ చేయలేరనే తీరు...
- పల్లె అధికారులపై కక్ష సాధింపు చర్యలపై ఆరోపణలు
- మాట వింటే సరే.. లేకుంటే విచారణ పేరుతో వేధింపులు
- అల్లాడుతున్న కిందిస్థాయి అధికారులు
- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు




2వ పేజీలో...

# రైతుల నెత్తిన ఇండస్ట్రియల్ జోన్

**(మొదటి పేజీ తరువాయి..)**

డ్రాఫ్ట్‌కి నాటి పాలకులు పెద్దపీట వేశారు. నిజానికి ఈ ఏర్పాట్లు కొత్తవేమీ కాదు. దశాబ్దాల కాలం క్రితం నుంచీ పట్టణీకరణకు ప్లానింగ్ అమలులో ఉంది. దీన్నే కెసిఆర్ సర్కార్ మరింత బలోపేతం చేసిన విషయం తెలిసిందే. తెలంగాణా వ్యాప్తంగా అనేక ముఖ్య పట్టణాల జాబితాలో అశ్వారావుపేట కూ స్థానం దక్కింది. దీంతో పట్టణం నుంచి ఉత్తర దిక్కుగా భద్రాచలం వైపు వెళుతుంటే ఊరుదాటగానే ఉన్న పెట్రోల్ బంకుల సమీపంనుంచే "ఇండస్ట్రియల్ జోన్" మొదలయింది. ఈ పర్యవసానంతో అమూల్య మైన పంటలు పండే ఖరీదైన రైతుల భూముల్లో భవిష్యత్ పారిశ్రామిక అవసరాల కోసం ప్రతీ వారూ తమతమ ఆస్తుల్లో మొత్తం విస్తీర్ణంనుంచి తదనుగుణమైన దామాషా ప్రకారం వదలి వేయాల్సి వస్తున్నది. కొత్తగా ఈ ప్రాంతంలో రియలెస్టేట్ చేయాలనుకునే వారికి ఈ పర్యవసానం శరాఘాతమే. ఇప్పటికే కొందరు తమ విలువైన భూములను బలవంతంగా రిజర్వ్ చేయాల్సి వచ్చింది. నిజానికి ఊట్లపల్లి రోడ్‌లో ప్రస్తుతం మంచి ధరలున్నాయి. అందువల్ల నష్టం అధికంగా ఉంటుంది. మరో బాధాకరమైన అంశం ఏమంటే ఈమార్గంలో., పెట్రోల్‌బంక్ సమీపంలో ఎడమచేతి వైపు గతంలో కొందరు వ్యవసాయ భూమినుంచి ఇళ్ళస్థలాలు తీసి విక్రయించారు. చాలామంది కొనుక్కున్నప్పటికీ, నేటికీ అందులో భవన నిర్మాణాలు చేపట్టలేదు. ఇప్పుడు ఆ భాగమంతా ఇండస్ట్రియల్ జోన్ లోకి వచ్చేసింది. రేపొద్దున్న ఇక్కడ ఇళ్ళు కట్టాలంటే., గ్రామ పంచాయతీ వారికి అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసినప్పుడు, ఖచ్చితంగా పర్మిషన్ రాదు. ఎందుకంటే ఈ వివరాలన్నీ అశ్వారావుపేట మేజర్ పంచాయతీ వారి వద్ద నిక్షిప్తమైఉన్నాయి. కాబట్టి తెలియక కొనుగోలు చేసినవారంతా అవస్థలు పడే పరిస్థితి ఉన్నది. ఇండస్ట్రియల్ జోన్ గా వర్గీకరించిన ప్రాంతంలో 2022 లో కొన్ని కంపెనీలు ఇక్కడికి రావడానికి ప్రయత్నించాయి. కెసిఆర్ సర్కార్ వారిని ఆహ్వానించింది. ఓ ప్రముఖ రంగుల కంపెనీ అయితే పెద్దఎత్తున తమ మార్కెటింగ్ విభాగాన్ని మొదలెట్టేందుకు చేసిన ప్రయత్నాలు చివర్లో నిలిచిపోయాయి. ఈలోపు ఎన్నికలు రావడంతో అదంతా మరుగున పడింది. ఈ మాట ఎందుకు చెబుతున్నామంటే., దీని విషయంలో పట్టణ ప్రముఖులు ఏదో ఒకటి చేసి, మాస్టర్‌ప్లాన్ ని మార్చకపోతే ఇబ్బందులు తప్పదు. ఇందుకు కామారెడ్డి-జగిత్యాల ఉదంతాలు గుణపాఠం కావాలి. అక్కడ కూడా ఇలానే విలువైన పేదల భూములను ఇండస్ట్రీస్ కి ధారాదత్తం చేసేందుకు మాస్టర్‌ప్లాన్ వేస్తే., అనేక ఉద్యమాలు ఉధృతంగా సాగాయి. రోజుల తరబడి పౌరవ్యవస్థ స్తంభించిపోయిన విషయం గుర్తుండే ఉంటుంది. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర విషయాన్ని చెప్పాలి. 06.01.2023 తేదీన కామారెడ్డి కలెక్టరేట్ వద్ద ఇదే విషయమై సాగిన భారీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు షబ్బీర్‌అలీ ఆనాడు ఒక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం వస్తే చిన్నచిన్న పట్టణాల్లో ఈ బెడద లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తరువాత ప్రజల తిరుగుబాటు పర్యవసానంగా 20.01.2023న కామారెడ్డి., జగిత్యాల్., మున్సిపాలిటీలు ఈ ఇండస్ట్రియల్ డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్ ని రద్దుచేస్తూ తీర్మానాలు చేయక తప్పింది కాదు. ఇంతకీ చెప్పొచ్చే దేమంటే., బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ వచ్చింది కాబట్టి, వీలైతే ఏదోఒక పెద్దస్థాయిలో సంప్రదింపులు జరిగి., మాస్టర్ ప్లాన్‌ని మార్చే అవకాశమేదైనా ఉందేమో చూస్తే చాలామంది సామాన్య రైతులకు మేలు జరుగుతుంది.

# నియంతా..? అధికారా?

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఓ అధికారి తీరు నియంతలా కనిపిస్తుందని, ఏమి చేయాలో అర్థం కాని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని కొందరు అధికారులు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. మండల పరిషత్‌లో అధికారి నియంత గిరి సాగిస్తున్న తీరుపై ప్రతి ఒక్కరు మండి పడుతున్నారు. 26 గ్రామ పంచాయతీల్లో పరిపాలన తీరును నిత్యం పరిశీలిస్తూ తన క్షేత్రస్థాయి పంచాయతీ అధికారులతో అనుసంధానం చేస్తూ పల్లె అభివృద్ధి పనులు చేయిస్తూ ఉండాలి. కానీ ఈ అధికారికి ఏమి అలా పట్టదు తనకు ఇష్టమైన పంచాయతీ పల్లె అధికారులను తనవెంట వేసుకుని ఎంజాయ్ చేస్తూ ఇష్టం లేని పల్లె అధికారులపై కక్ష పెట్టుకుని రికార్డులు విచారించాలని విచారణ పేరుతో వేధింపులకు గురి చేసి ఇష్టం వచ్చినట్టు మాట్లాడి తన గుప్పెట్లోకి తీసుకోవడం ఆ అధికారికి పరిపాటిగా మారింది. ఈ మధ్య కాలంలో మండలంలో ఉన్న ఓ గ్రామ పంచాయతీ అధికారి తనకు సహకరించడం లేదని ఉద్దేశంతో రికార్డులు విచారించాలని గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్నటువంటి ఆ గ్రామ పంచాయతీ రికార్డులను సైతం తాను స్వాధీనం చేసుకుని వెళ్లిపోయిన పరిస్థితి చూస్తుంటే అధికారి బరితెగింపు అర్థమవుతుంది. నేనే మోనార్క్‌ని నన్నెవరూ ఏమీ చేయలేరనే జిల్లాలో తానే కింగ్ మేకర్‌గా ఉంటున్నాననే రీతిలో క్షేత్రస్థాయి అధికారులపై వేధింపులకు పాల్పడుతున్న దుస్థితి దాపురించిందని పలువురు అధికారులు మండి పడుతున్నారు. ఆ బడా అధికారికి ఎ వరైనా మాట వింటే సరే లేకుంటే పంచాయతీ రహస్య సమాచారం మొత్తం వేరే బయట తనవెంట తిరిగే బ్రోకర్లకు చెప్పి క్షేత్రస్థాయి అధికారులను బదనాం చేసేందుకు పూనుకుంటున్న పరిస్థితులు లేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో నిర్వహించిన ప్రజా పరిపాలన కార్యక్రమానికి సంబంధించి పల్లెల్లో ఖర్చు అయినటువంటి డబ్బులను చెక్ రూపంలో సంబంధిత అధికారి ఇస్తే మండల పరిషత్‌లో కింగ్ మేకర్‌గా వ్యవహరించే ఇంకొక అధికారి ఈ బడా అధికారి ఇద్దరు కలిసి ఆ డబ్బులు నొక్కేసినట్టు బలమైన ఆరోపణలు వస్తున్నాయి. పల్లె ఖర్చుకు డబ్బులు పంచలేదు ఇవ్వలేదని సమాచారం ఆ నోట ఈ నోట బయటికి రావడంతో ఆ ఇద్దరూ అధికారులు హుటాహుటిన మండలంలో క్షేత్రస్థాయి అధికారులు దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి ఆ డబ్బుల్ని ఖర్చు పె ట్టిన వారికి ఇచ్చిన పరిస్థితులు కూడా లేకపోలేదు. అంతేకాకుండా పల్లె అధికారులు తన మాట వినకపోతే తన అనుచరులతో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయండని ఈ బడా అధికారి తన అనుచరులతో ఫిర్యాదులు చేయడం అలవాటు అయిపోయింది. భయాందోళనలో ఉన్న ఆ పల్లె అధికారులు సమాచారం కోసం ఫిర్యాదు చేసిన సదర వ్యక్తి దగ్గరికి వెళ్తే మీ దగ్గరకొస్తే మళ్లీ తానే మధ్యవర్తిగా వ్యవహరించి తానే సెటిల్‌మెంట్ చేస్తానని కొందరు బ్రోకర్లను ఏర్పాటు చేయడం అధికారికి అలవాటుగా మారింది. ఇలా గ్రామాల్లో రాజకీయాలు చేస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు చిచ్చు పెట్టిన పరిస్థితులు సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో నిత్యం చాంబర్‌లో సెటిల్‌మెంట్‌లకే కేంద్ర బిందువుగా మారిన పరిస్థితి ఉంది. మండలంలో ఓ పంచాయతీ అధికారిని తన వెంట వేసుకుని తనతోనే బ్రోకరిజం చేస్తున్న దుస్థితిపై పలువురు నివ్వెర పోతున్నారు. ఏది ఏమైనా ఇలాంటి రాక్షసులా వ్యవహరిస్తున్న బడా అధికారిపై జిల్లా ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.

**పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం : ఎంపిడిఓ రామయ్య**

మండలంలో పల్లె అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్టు వస్తున్న ఆరోపణలపై ఎంపిడిఓ రామయ్యను వార్త వివరణ కోరగా అటువంటిది తన దృష్టికి ఇంత వరకు రాలేదని దీనిపై పూర్తిస్థాయిలో తెలుసుకుని విచారిస్తామని ఆయన తెలిపారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 5 - ప్రభాతవార్త:

ఈ నెల 11వ తేదీన జిల్లాలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నిశాఖల అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో మాట్లాడారు. రామాలయ దర్శనం అనంతరం జిల్లాలోని అభివృదినద పనులపై సీఎం రివ్యూ మీటింగ్‌కు గిరిజన భవన్‌లో అన్ని ఏర్పాట్లు చేఉయాలన్నారు. లక్ష్మీపురం గ్రామం సమీపంలో ఎంపిక చేసిన సభా స్థలంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రామాలయ దర్శనం, హెలీప్యాడ్ నిర్మాణం, సభాస్థలికి ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. సభా ప్రాంగణంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయాలని అగ్నిమాపక దళం సిద్దంగా ఉండాలన్నారు. అనంతరం జిల్లాలో జరిగే అన్ని అభివృదినద పనులు పురోగతిపై ప్రణాళికలు ఇసద్ధం చేయాలన్నారు. ధరణి, ఎల్లారెస్ ప్రరజాపాలనకు మొత్తం ఎన్ని ధరఖాస్తులు వచ్చాయని, ధరఖాస్తు చేసుకున్నారు, ఎంత మంది అర్హులు ఉన్నారు, అన్ని వివరాలపై ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. భద్రాచలం రామాలయ పరిధిలోని భూముల వివరాలు, భద్రాచలం రామాలయ అభివృదినద కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో రవీంద్రనాథ్, డీఆర్డీవో పీడీ విద్యాచందన, జిల్లా పరిపాలనా అధికారి గన్యా, డీఎంహెచ్‌వో శిరీష, డీఎస్‌వో రుక్మిణి, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఎక్సైజ్ సూపరింటెండ్ జానయ్య, ఇరిగేషన్ ఈఈ అర్జున్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల ఆదాయ వ్యయాల నిర్వహణకు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలి : కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 5 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీల ఆదాయ, వ్యయాల నిర్వహణకు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024- 25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన పట్టణ ప్రగతి అంశాలపై మున్సిపల్ చైర్మన్ల, పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, డీఈలు, పారిశుధ్య అధికారులు, టీపీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలకు ప్రత్యేక ఆదాయ, వ్యయాలను బేరీజు వేసి ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా బడ్జెట్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ రూపాయి లెక్క తీయాలని, బడ్జెట్ ప్రకారం అజెండా తయారు చేసి కౌన్సిల్ ఆమోదం తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటింటి నుంచి వ్యర్థాల సేకరణ ప్రక్రియ కొత్తగూడెంలో 72, పాల్వంచలో 81, ఇల్లెందులో 96, మణుగూరులో 62 శాతం జరుగుతుందని, తక్కువ సేకరణ జరుగుతున్నవార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ విద్యాచందన, కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ, మణుగూరు మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి మాట రాకూడదు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరుల లభ్యత వినియోగంపై సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో పర్యవేక్షణ చేయాలన్నారు. పాలేరు,వైరా,లకారం,లంకపల్లి జలాశయాల్లో లభ్యత వచ్చే నాలుగు నెలలకు సరిపడా కావాలి ్సన నీటి లభ్యతకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.బేతుపల్లి,బోడేపూడి సుజలాం సఫాలం, భగీరధ ఎన్ఎస్‌పి ద్వారా నీటిని సమకూరు ్చకుంటే భూగర్భ జలాలు పెరగడంతో పాటు బోర్లు,బావుల్లో గ్రావిటీ పెరుగుతుందని తద్వారా వర్షాబావ పరిస్థితుల దృష్ట్యా నీటి కొరతను అదిగమిం చవచ్చన్నారు. మిషన్ భగరీధతో పాటు ఇతర నీటి లభ్యతకు చర్యలు చేపట్టాలన్నారు. 50శాతం గ్రౌండ్ వాటర్‌ను సమకూర్చుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ మంత్రి సూచనల ప్రకారం నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధ చేయడం జరుగుతుందని,తాగునీటి లభ్యత, వినియోగంపై సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. దానవాయిగూడెంలో ఫిల్టర్‌బెడ్స్‌తో పాటు లకారంలో 5ఎం ఎల్‌డి ఫిల్టర్‌బెడ్స్ ద్వారా నగరంలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ఇన్‌టెక్ వెల్ ద్వారా రోజు వారి వినియోగంకు కావాల్సిన నీటి లభ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, జలాశయాలతో పాటు గ్రామాల్లో ఉన్న బోర్లను పునరుద్ధరించడం జరిగిందని, రోజువారి వినియోగంకు 013 టిఎంసీ అవసరమవుతుందని ఏప్రిల్1నాటికి 1టిఎంసి నీటిని సమకూర్చుకున్నట్ల యితే వచ్చే నాలుగు నెలల వరకు సప్లయి చేసేందుకు ఇబ్బందులుం డవన్నారు.కార్పోరేషన్ పరిధిలో 33ఎంఎల్‌డి సప్లయి చేసి వారమని, మరో 5ఎంఎల్‌డి పెంచడం జరిగిందని, ఇప్పటి వరకు 4వమోటర్లు రన్నవుతున్నాయని మరో మోటరును కూడా సిద్ధం చేయడం జరిగిందని 5మోటర్ల ద్వారా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇరిగేషన్ శాఖ అధికారులు వివరించారు.పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, శిక్షణ కలెక్టర్ పాల్గొన్నారు.

# మళ్లీ ఎల్ఆర్ఎస్ గొడవ...!!

**(మొదటి పేజీ తరువాయి..)**

ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ఇది వినియోగదారులకు అదనపు ఆర్ధిక భారం తెచ్చిపెట్టే స్కీమ్ అనే అభిప్రాయాలు ఉన్నాయి. ఒకసారి ప్రభుత్వానికి స్టాంపుడ్యూటీ చెల్లించి ప్రభుత్వ ఆధారిటి రిజిస్ట్రార్ వారి ద్వారా రిజిస్ట్రేషన్ పొందిన వారు మళ్లీ ప్రభుత్వానికి అదనంగా డబు ్బలు చెల్లించి హక్కులు పొందాల్సిన అవసరం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.పదేళ్ల క్రితం తక్కువ ధరకు ఇంటి స్థలం ఉదాహరణకు 200 గజాలు కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు, మళ్లీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ కోసం అప్పట్లో చెల్లించిన రేటు కంటే ఎక్కువ డబ్బులు చెల్లించాల్సి రావడం పట్ల లబ్దిదారులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఏదో అవసరాల కోసం తనకున్న ప్లాట్లు సగం విక్రయించుకోవాలనుకుంటే ఎల్ఆర్ఎస్ ఉండాలంటున్నారు. ఈ నిబంధన పేద,మద్యతరగతి ప్రజలకు కష్టతరంగా మారిందని చెప్పవచ్చు.

**.... నాడు కాంగ్రెస్ కాదంటే ... నేడు బిఆర్ఎస్ వద్దంటుంది...**

ఇదిలా ఉంటే కేసిఆర్ ప్రభుత్వంలో ఎల్ఆర్ఎస్ రద్దుకోసం పట్టుబట్టిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కేసిఆర్ సర్కారు బాటనే ఎంచుకుంది. ఆనాడు ఈ పథకం కాసుల కోసం అయితే... మరి ఈనాడు ఏమిటి...! సరిగ్గా ఇదే వాదనను జనంలోకి బలంగా తీసుకెళ్లే వ్యూహంతో బిఆర్ఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చింది.ఎల్ఆర్ఎస్ కోసం డబ్బు కట్టమని అడిగిన వాళ్లకు అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడిన మాటల ఆడియో వినిపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటిఆర్ ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం నిర్ణయాలు,పథకాలపై ఆనాటి కాంగ్రెస్ ప్రతిపక్షం ఆందోళన చేసిన, ఈనాటి ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలపై నేడు బిఆర్ఎస్ విపక్ష నేతలు ఆందోళనకు దిగిన రెండింటికి పెద్ద తేడా లేదని కొందరు పేర్కొంటున్నారు. అయితే ఎల్ఆర్ఎస్ స్కీం రూపశిల్పి మాత్రం కేసిఆర్ అనే విషయంలో ఎవరికి భిన్నాభిప్రాయం లేదని చెప్పవచ్చు.ఎల్ఆర్ఎస్ గొప్పతనాన్ని వర్ణించనలవి కాదని, వాదించిన బిఆర్ఎస్ ఇప్పుడు దాన్ని అమలును అడ్డుకోవాలని పిలుపునివ్వడం, కాంగ్రెస్ సర్కారును ఇరుకును పెట్టేందుకే అనే వాదన నిజమే కావచ్చు.అయితే నాడు, నేడు ఎల్ఆర్ఎస్ చేయించుకోవాల్సిన వారు మాత్రం ఇష్టం లేకపోయినా, కష్టంగానైనా అవసరం కోసం,అప్పుసప్పు చేసి డబ్బు చెల్లిస్తున్నారనేది ప్రజల మాట.

**పెండింగ్ దరఖాస్తుల వారికి గడువు ఇచ్చిన సర్కారు...**

జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలతో పాటు ఖమ్మం నగరంలో దాదాపు రూ.1000/-లు కట్టినవి 39 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.2015-16లో 18,000 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 13,122 దరఖాస్తులను అప్రూవల్ చేశారు. 4878 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా రూ.10వేల చొప్పున కట్టినవి వాటికి సంబంధించి రెండవ కిస్తీ చెల్లించుకునే దానికి ప్రభుత్వం ఉత్తర్వులు రాగానే పైకంచెల్లించాల్సి ఉంది. ఇక 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు ఖమ్మంనగరంలో 39 వేలు వచ్చాయి. వాటిలో 8వేల దరఖాస్తులు మాత్రమే ప్రాసెస్‌లో ఉన్నాయి. మిగిలిన 31వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలుకు శ్రీకారం చుట్టడాన్ని బిఆర్ఎస్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచార హస్త్రంగా వాడుకోబోతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

## అత్యంత ఘనంగా వార్షిక క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవం




*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*

సింగరేణి కారోనపరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించినటువంటి వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవం ఘనంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. 2023-24 సంవత్సరంలో గేమ్స్, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానోత్సవం చేశారు. జీఎం పర్సనల్ బసవయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. సింగరేణి యాజమాన్యం క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి క్రీడాకారుల కోసం సుశిక్షితులైన కోచ్‌లతో కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తూ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఉద్యోగులు తమతమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ క్రీడల్లో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోలిండియా స్థాయి పోటీల్లో మన సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ త్యాగరాజన్, సీఎంవోఏఐ కార్పోరేట్ వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్‌రెడ్డి, సీనియర్‌పీవో ఏరియా ఆనరరీ సెక్రటరీ శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎంసీ పాస్‌నెట్, కార్పోరేట్ ఏరియా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఏవీ రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*మధిరరూరల్, మార్చి 5, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సిరిపురం గ్రామంలోని వైన్‌షాపు ఎదురుగా మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. మధిర నుంచి వైరా వెళ్తున్న ట్రాలీ ఆటో, వైరా నుంచి వస్తున్న ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ బొగ్గవరపు ధర్మారావు తీవ్రంగా గాయపడ్డాడు. ధర్మారావును మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మున్సిపాలిటీ అధికారులు సమయపాలన పాటించాలి: కమీషనర్ వేణు

*వైరా,మార్చి05,ప్రభాతవార్త:*




వైరా మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది ప్రతిఒక్కరూ సమయపాలన పాటించి ఆఫీస్‌కార్యకలాపాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని వైరా మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు అన్నారు. మంగళవారం మున్సిపాల్ కమీషనర్ వేణు మాట్లాడుతూ సమయపాలన పాటించకుండా ఆఫీస్‌కు ఎవరు వచ్చిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉదయం 10గంటలకు ప్రతిఒక్కరూ మున్సిపాల్ కార్యాలయంలో విధుల్లోచేరాలని అలాకాకుండా పనులు ఉన్నాయని లేట్ అయిందని చెప్పిసమయపాల పాటించకపోతే ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యాలయంలో జరుగుతుందని, ప్రతిఒక్కరూ తప్పకుండా ఉదయం 10గంటలకే విధులు హాజరు కావాలని తెలిపారు. ప్రతిఒక్క అధికారి మున్సిపాల్‌పరిధిలోని ప్రజలకు జవాబుదారిగా ఉండి వారి సమస్యలు వినతులు తీసుకొని పరిష్కరించేందుకు కృషిచేయాలని తెలిపారు.

## న్యాయం చేయాలంటూ రైతుల ఆందోళన

### పురుగుమందు డబ్బాలతో రైతుల నిరసన



*ములకలపల్లి, మార్చి 5 ప్రభాతవార్త :*

మంచి విత్తనాలంటూ మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టారని, వీటితో సాగుచేసిన తాము తీవ్రంగా నష్టపోయామంటూ మంగళవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫెర్టిలైజర్ దుకాణం ఎదుట గిరిజన రైతులు పురుగుమందు డబ్బాలతో ఆందోళన చేపట్టారు. ములకలపల్లి మండలం తాళ్లపాయకు చెందిన గిరిజన రైతులు యాసంగి వరిసాగు కోసం ములకలపల్లికి చెందిన బాలాజీ ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్ దుకాణంలో వరి విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేపట్టారు. వరి విత్తనాలు వయస్సు రాకముందే ఈనిక దశకు వచ్చి తాలు కంకులు వేశాయంటూ తీవ్రంగా మండిపడ్డారు. దీనివల్ల తాము ఆరుగాలం కష్టించి పండించిన పంట నష్టపోయామంటూ రైతులు లబోదిబోమంటున్నారు. దీనిపై ఇప్పటికే స్థానిక పోలీస్‌స్టేషన్, వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదులు సైతం చేసినట్లు రైతులు తెలిపారు. దుకాణ యాజమాన్యం, విత్తన కంపెనీల ఏజెంట్లు రైతుల పట్ల అమర్యాద ప్రవర్తిస్తున్నారని, అవి నకిలీవి కావని హేళనగా మాట్లాడుతూ రైతులదే తప్పంటూ ప్రచారం చేస్తున్నారని పురుగుమందు డబ్బాలతో ఆందోళనకు దిగారు. అధికారులు తమకు న్యాయం చేయకపోతే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోవడం ఒక్కటే మార్గమని వాపోయారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

## మెట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో మంత్రి సతీమణి ప్రత్యేక పూజలు



*సత్తుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో వేంచేసి యున్న శ్రీ మెట్ట ఆంజనేయ స్వామివారి దేవాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ, చేనేత



రంగాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి తుమ్మల బ్రమరాంభ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆంజనేయస్వామివారి సన్నిధిలో ఆకు పూజతో పాటు 108 కళాశాలు మరియు హనుమాన్ చాలీసాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో తుమ్మల బ్రమరాంభ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లూరు అంకం రాజు, కమిటీ బాధ్యులు మహా అన్నదాన కార్యక్రమానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగల్ల నర్సింహారావు, కాజా శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు హాజరై అన్న, ప్రసాదాలను స్వీకరించారు.

# నేరాలు-దారుణాలు



## టిప్పర్‌ఢీకొని వ్యక్తి మృతి



*పాల్వంచ క్రైం, మార్చి 5 - ప్రభాతవార్త:*

మండలంలోని జగన్నాథపురం గ్రామం వద్ద మంగళవారం టిప్పర్‌లారీ ఢీకొని జూలూరుపాడు మండలం బచ్చలకోయగూడెంకు చెందిన జక్కుల నరసింహారావు (40) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం... మృతుడు నరసింహారావుతో పాటు అదే గ్రామానికి చెందిన అతన్ని సోదరులు జక్కుల కృష్ణ, సంగయ్య, గూడపాటి రాములు ఇంతర ప్రాంతాలకు పోయి మేకలు, గొర్రెల క్రయవిక్రయాల వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో మంగళవారం అశ్వాపురం తో పాటు పలు గ్రామాలకు వెళ్లి మేకలు గొర్రెలు బేరం చేసి తిరిగి వస్తుండగా జగన్నాథపురం గ్రామం సమీపంలోకి రాగానే తోగ్గూడెం క్వారీ నుంచి మెటల్ వేసుకొని వస్తున్న టీఎస్ 28 టీ 5777 నంబర్ గల టిప్పర్‌లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో బండి నడుపుతున్న నర్సింహారావు టిప్పర్ టైర్ కింద పడ్డాడు. వెనక కూర్చున్న రాముకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పాల్వంచ రూరల్ ఎస్సై ఎనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు



*చంద్రుగొండ, మార్చి 5 - ప్రభాతవార్త:*

మండలంలోని తిప్పనపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. సుజాతనగర్‌కు చెందిన భార్యాభర్తలు తిరుమలరావు, రమణ టీవీఎస్ వాహనంపై అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యలోని తిప్పనపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన భార్యాభర్తలను 108 అంబులెన్‌నసలో చికిత్స నిమిత్తం కొత్తగూడెంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## భూవివాదంలో ముగ్గురికి గాయాలు

*చంద్రుగొండ, మార్చి 5 -*





*ప్రభాతవార్త:*

భూ వివాదం నేపద్యంలో జరిగిన ఘర్షణలో ముగ్గురికి గాయాలైన ఉదంటం వెంగన్నపాలెం గ్రామంలో మంగళవారం జరిగింది. అయ్యన్నపాలెం గ్రామంలో ఇల్లు, ఇంటి స్థలం విషయమై ఆళ్లకుంట రాధ, బాలకృష్ణ కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా వివాదం ఉంది. ఈ క్రమంలో తాజాగా రాధతో పాటు కుటుంబ సభ్యులు వివాదం ఉన్న స్థలంలోకి వెళ్లారు. దీంతో ప్రత్యర్థి వర్గీయులైన బాలకృష్ణ కుటుంబీకులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో రాధాతో పాటు మాధవి, సాయిలకు గాయాలయ్యాయి. బాధజతులకు బలమైన గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాచినేని రవి తెలిపారు.




## ప్రధానోపాధ్యాయుడికి ఉపాధ్యాయుల వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఎస్ఎన్ఎం జడ్పీహెచ్ఎస్ కొర్రాజులగుట్ట కాంప్లెక్స్ పరిధిలో గల సీపీఎస్ ఉద్యోగుల యొక్క పీఆర్సీ, డీఏ ఏరియల్ బిల్లులు ఎస్టీవో సమర్పించుటలో జరిగిన జాప్యానికి గల కారణాలు తెలియజేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నందున సత్వరమే ఆయా బిల్లులను ఎస్టీవోలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని టీఎస్ యూటిఎఫ్ మండల కమిటీ పక్షాన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు వినతి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం త్వరలోనే బిల్లులను పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కార్యదర్శి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు జే.శ్రీను, కాంప్లెక్స్ కన్వీనర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన రాకపోకలకు ఆటంకం లేకుండా రహదారులు, భద్రతా పరమైన అంశాలు వాటిపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెలిప్యాడ్, సభాస్థలి ఏర్పాటు విషయమై అధికారులకు స్థానిక నాయకులు సహకరించాలన్నారు. మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రమేష్‌రెడ్డి, డీ.ప్రభాకర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ స్వామికి వెండి మకరతోరణం, అష్టలక్ష్మి కలశం బహూకరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల అతి పురాతన శ్రీసీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంకు భక్తుల సహకారంతో వెండి మకరతోరణం, అష్టలక్ష్మి కలశంను మంగళవారం స్వామి వారికి బహూకరించారు. భక్తుల సహకారంతో ఈ రెండు స్వామివారికి అందించడం జరిగిందని ఆలయ అర్చకులు సత్యవ్రత శర్మ తెలిపారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన బస్టాండ్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఐటీసీ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.10లక్షల నిధులతో ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న స్థానికుల కోరిక మేరకు మోతె గ్రామంలో నూతన బస్టాండ్‌కు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఐటీసీ హెచ్ఆర్ మేనేజర్ చెంగల్‌రావు, కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు ఎదగాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత ఆదేశాల మేరకు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో.ఆర్డినేటర్ సంతోష రూపా మాట్లాడుతూ .. చట్టాలలో మహిళలకు ఉన్న హక్కులను, అన్ని రంగాల్లో ముందుకు ఎదగాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు బాల్య వివాహాలు చేయవద్దని, డిగ్రీ చదువుతో పాటు ఉన్నత చదువులు చదివి లక్ష్యం చేరే దిశగా నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాన్‌మెల్టన్, వైస్ ప్రిన్సిపల్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, సఖి అడ్మిన్ శుభశ్రీ, కళాశాల మహిళా సాధికారిక సెల్ రాగసుమ, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమం ప్రారంభం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రావణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన ప్రారంభోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నుండి ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ రాష్ట్ర స్థాయి అదికారులు పాల్గొంటారని కావున అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో వాటర్‌మేళా

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో వాటర్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకుడు బీ.తాతారావు, ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ చెంగల్‌రావు, ఐటీసీ బంగారు భవిష్యత్తు ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ డా.లక్ష్మీనారాయణమ్మ, సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణ కిషోర్, మంజునాథ్, ఇతర ప్రభుత్వ అధికారులు, జిల్లాలోని రైతులు ఈ వాటర్ మేళా కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమానికి ఐటీసీ ఎమ్మెస్కె మేనేజర్ జయప్రకాష్ మాట్లాడుతూ .. వాటర్ మెల యొక్క విశిష్టతను రైతులకు వివరిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.




## పార్లమెంట్ సీటు ఆదివాసీ అభ్యర్థులకే కేటాయించాలి

**-ఆదివాసీ అఖిలపక్ష జేఏసీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ సీటును అన్ని రాజకీయ పార్టీలు, తమ అభ్యర్థులుగా ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ పిలుపునిచ్చాయి. జేఏసీ నాయకులు పాయం సత్యనారాయణ, సోడి చంటి, సోయం పలువురు నాయకులు దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి, కోయనర్సాపురం, మారాయిగూడెం, భీమవరం, పెద్దఆర్లగూడెం, లచ్చిగూడెం, చిన్నఆర్లగూడెం, కాటాయిగూడెం తదితర గిరిజన గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించి కరపత్రాలను పంచారు. ఆదివాసీలకు పార్లమెంట్ అభ్యర్థి సీటును కేటాయించాలని లంబాడీ సామాజిక వర్గానికే కట్టబెడుతున్నారని, ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీలను చైతన్యం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లంబాడీ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు సీటు కేటాయిస్తే ఆదివాసీలు వారిని ఓడించడానికి సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటెబోయిన సాయి, శ్యామల, వెంకటేష్, కొర్సా జగదీష్, పెనుబల్లి వెంకటేష్, కొర్సా చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు పార్టీ మారే విదానాన్ని తీసుకురావద్దంటూ ఫ్లెక్సీ ఏర్పాటు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



నియోజకవర్గంలో గెలిపించిన ప్రజాప్రతినిదులు, కార్యకర్తలను అవమానించే విదంగా హేళన చేసే విదంగా పార్టీ మారే విధానాన్ని తీసుకురాకూడదని ఆదివాసీల పేరుతో దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద మంగళవారం ఫ్లెక్సీలు వెలిసాయి. కుంజా బొజ్జి, సున్నం రాజయ్య, గుమ్మడి నర్సయ్య, ఆదివాసీ జాతి కీర్తిప్రతిష్టలు నాలుగు దిక్కులా వ్యాపింపజేశారని, వారి వారసత్వాన్ని కొనసాగించి ఆదివాసీల గౌరవాన్ని కాపాడుకోవాలని అందులో పేర్కొన్నారు. ప్రజల నిర్ణయాన్ని కార్యకర్తల శ్రమను నాయకుల తెగింపును తక్కువగా చూసి మీ దారి చూసుకోవడం హేయమైన విషయం అని, ఇప్పుడిప్పుడే చైతన్యం పొంది అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళున్న ఆదివాసీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయే విదంగా ప్రవర్తించరాదని ఆ ఫ్లెక్సీల్లో పేర్కొన్నారు. ఆదివాసీల పేరుతో వెలిసిన ఈ ఫ్లెక్సీలు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# శివాలయం నూతన పాలకవర్గం వేయకపోవడంలో ఆంతర్యమేమిటో...

## పెద్దాయన మనసులో ఏమోందో తెలియక అయోమయంలో ఆశావాహులు
## కమిటీ ఏర్పాటుతో కుమ్ములాటలు బయటపడతాయని జంకుతున్న ఆపెద్దాయనా...
## ఎల్లుండి నుంచే ప్రారంభం కానున్న జాతర ఉత్సవాలు-పలుశాఖల మధ్య కొరవడిన సమన్వయం...

*(మధిరరూరల్-ప్రభాతవార్త):*
దక్షిణ కాశీగా పేరొందిన మధిరలోని శ్రీమృత్యుంజయస్వామి దేవాలయ నూతన పాలకవర్గాన్ని నియమించడంలో అధికార కాంగ్రెస్ పార్టీ మీనమేషాలు లెక్కిస్తుందనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. ఈనెల ఏడోతేదీ నుంచి శ్రీ మృత్యుంజయస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర వేడుకలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు



మండలాలకు చెందిన భక్తులు లక్షలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ నూతన పాలకవర్గాన్ని నియమించటంలో అధికార కాంగ్రెస్ పార్టీ విఫలమైందనే ఆరోపణలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆలయం చెంతనే వైరా నది ఉండటంలో పలువురు భక్తులు తమ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు పిండప్రధానాలు చేసేందుకు భారీగా తరలివస్తుంటారు. వైరా నదిలో ప్రస్తుతం చుక్కనీరు కూడా లేకుండా పోయింది. ఆలయ నూతన పాలకవర్గం నియామకంలో డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుండటంతో భక్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో లేనప్పుడు ఉన్న చూపిన శ్రద్ధ అధికారంలో ఉన్నప్పుడు కన్పించటం లేదని భక్తులు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇదిలా ఉంటే నూతన పాలకవర్గాన్ని నియమించేందుకు ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఎవరిని చైర్మన్‌గా నియమించాలో తెలియక ఆపెద్దాయన అయోమయానికి గురవుతున్నారు. ఈ



తరుణంలో పార్టీలో కుమ్ములాటలు బయటపడతాయోనని జంకుతున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఎల్లుండి నుంచే జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నిర్వహణ కమిటీని ఏర్పాటుచేసి అందరి ఆశావాహులను నియమించి తూతూ మంత్రంగా ఉత్సవాలు నిర్వహించాలని ఆపెద్దాయన ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

**అడుగంటిన వైరా నది**

మధిరలోని శ్రీమృత్యుంజయస్వామి ఆలయ చెంతనే ఉన్న వైరా నదిలో నీరు లేక



అడుగంటిపోయింది. మహాశివరాత్రి రోజు భక్తులు స్నానాలు ఆచరించేందుకు చుక్కనీరు లేకుండాపోయింది. రెండు రాష్ట్రాలోని భక్తులు ఈ ఆలయానికి వచ్చి శివునికి పూజలు చేయటం ఆనవాయితీగా వస్తుంది. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ ఆలయం చెంతనే ఉన్న వైరా నదిలో చుక్కనీరు కూడా లేకపోవడంతో పలువురు ఆందోళన చెందుతున్నారు. మహాశివరాత్రి రోజున భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి నది ఒడ్డున పిండప్రధానాలు చేస్తుంటారు. ప్రస్తుతం వైరా నదిలో నీళ్ల అడుగంటిపోయాయి. డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకొని వైరా రిజర్వాయర్ నుంచి మధిర ఏటికి నీరు విడుదల చేయించాలని భక్తులు కోరుతున్నారు.

పలుశాఖల మధ్య కొరవడిన సమయం...

జాతర ఉత్సవాలకు సంబంధించి పలుశాఖల మధ్య సమన్వయం కొరవడింది. మునిసిపల్, విద్యుత్, ఫైర్, వైద్య తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం ఎవరికి వారే యమునాతీరు అన్న చందంలా మారింది.




జాతరలో ఆహ్లాదకర వస్తువుల ఏర్పాటులో తక్కువ ఎత్తులో విద్యుత్ వైర్లు వేలాడుతున్నా తమకేమీ పట్టనట్లు మునిసిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నారు. ఆలయ నూతన పాలకవర్గాన్ని నియమించకపోవడంతో ఎవరికివారె ఇష్టానుసారంగా జాతర ఉత్సవాల ఏర్పాట్లను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఈ విషయమై పలువురు ప్రశ్నించినప్పటికీ



తమకు సంబంధం లేదని మునిసిపల్ అధికారులు చెప్పటం గమనార్హం.

విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్న విషయమై మునిసిపల్ ఆర్ఐ రాముని ప్రశ్నించగా... తమకు ఏమీ సంబంధం లేదని విద్యుత్ అధికారులు చూసుకోవాలని చెప్పటం కొసమెరుపు.




## సీసీ రోడ్లకు శంకుస్థాపన



*మధిరరూరల్, మార్చి 5, ప్రభాతవార్త:*
మధిర మండల పరిధిలోని చిలుకూరు, ఖమ్మంపాడు, మాటూరు గ్రామాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ మెండెం లలిత, కాంగ్రెస్ నాయకులు నిడమానూరి సంధ్య, మువ్వా వెంకయ్యబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చావా వేణు, పులిబండ్ల చిట్టిబాబు, చిలివేరు బుచ్చిరామయ్య, దారా బాలరాజు, పగిడిపల్లి డేవిడ్, దొండపాటి లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, రావిరాల సత్యనారాయణ, ఆంజనేయులు, బండారు మల్లిఖార్జున్, అద్దంకి వెంకటరత్నం, బంకా రాజు, బిట్రా ఉద్దండయ్య, పగిడిపల్లి డేవిడ్, పత్తేపురపు సంగయ్య, కరివేద రాంబాబు, పంచాయతీ కార్యదర్శి మాధవి, సునీల్, చామలమడుగు జీవరత్నం, కృష్ణారావు, కొంగల ప్రసాద్, పుట్టా పుల్లారావు, కోటేశ్వరరావు, కొంగల భాస్కర్‌రావు, కోలా శంకర్రావ్, కపిలవాయి సత్యనారాయణరాజు, కోట కృష్ణ, కొట్టే గోపాలకృష్ణ, వారం శ్రీను, మేడిశెట్టి రామకృష్ణ, పుట్టా అబ్రహం, కొట్టే విజయ, పుట్టా ఎనమ్మ, కొంగల సతీష్, కొమ్మగిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



*మధిరరూరల్, మార్చి 5, ప్రభాతవార్త:*
మహాత్మా జ్యోతిబాపూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని స్త్రీ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం కృషిచేసినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకథ ఏరనపడుతుందని మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన క్రీడాపోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన యూటీఎఫ్ మహిళలకు క్రీడాపోటీలను ఏర్పాటుచేయడం అభినందనీయంగా పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. కార్యకమ్రంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.నాగూర్‌వలి, మధిర, ఎర్రుపాలెం మండలాల అధ్యక్షులు ఏ.వినోదరావు, బి.నాగరాజులు, నాయకులు షేక్.ఇబ్రహీం, చెన్నయ్య, రాణి, కళావతి, భీమ్‌శంకర్‌రావు, తాళ్లూరి ఆంజనేయులు, మీరాఖాన్, ఎస్.స్వర్ణలత పాలొగన్నారు.



# వైరా లయన్స్‌క్లబ్ జనరల్‌బాడీ సమావేశం

## మానసిక వికలాంగునికి రూ.25వేలు ఆర్థిక సహాయం

*వైరా,మార్చి05,ప్రభాతవార్త:*
వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. 8 నెలల కాలంలో చేసిన సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. 8 నెలల కాలంలో 6 లాప్టాప్‌లు, 40 కుటుమిషన్‌లు, లక్ష రూపాయలకు పైగా విద్యార్థులకు ఆర్థిక సహాయం, సభ్యులపుట్టినరోజుపెళ్లి రోజు వేడుకలకు నిత్యవసర సరుకు లపంపిణీ, చిరు వ్యాపారులకు 20 లయన్స్ గొడుగులు, 10 నాలుగు చక్రాల బండ్లు, వృద్ధాశ్రమాల వృద్ధులకు అనాధలకు విశేష సేవలు అందించామని డాక్టర్ కాపా మురళీకృష్ణ, నంబూరు మధు ఆర్థిక సహాయంతో నిరుపేదలకు సహాయం అందించామని క్లబ్ సభ్యుల ప్రోత్సాహంతో వారి ఆర్థిక సహాయంతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పెనుగొండ ఉపేందర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా గవర్నర్ సిహెచ్‌వి.శివప్రసాద్‌పాల్గొని గత 8 నెలలుగా 317 సేవా కార్యక్రమాలు చేయడం



ఆనందదాయకమని క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. జిల్లాలో ఉన్న క్లబ్‌లలో రూరల్ క్లబ్‌గా జిల్లాస్థాయిలో మల్టిపుల్‌లో అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును లయన్స్‌క్లబ్ వైరా ముందంజలో ఉందని తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ సభ్యులు సహాయ సహకారాలతో బస్వాపురానికి చెందిన నిరుపేద వికలాంగుడు సాయి ఫణీంద్ర ఆకస్మికంగా వచ్చిన మానసిక వికలాంగత్వంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం క్లబ్ సభ్యుల యొక్క సహకారంతో రూ.25వేలు సమీకరించి జిల్లా గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు. జనరల్‌బాడీ సమావేశంలో విడిజి2 నంబూరు మధు మాట్లాడుతూ భవిష్యత్తులో పర్మినెంట్ ప్రాజెక్ట్ చేసేవిధంగా అందరం కృషి చేయాలని, క్లబ్ యొక్క ఉన్నతికి ప్రతిఒక్కరూ సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పనిచేసిన అధ్యక్షులందరూ క్లబ్‌ను ఉన్నతస్థానంలో నిలిపే



విధంగా కృషి చేశారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, జిఎంటికోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటిప్రభాకర్, చింతనిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, మాదినేని సునీత, మిట్టపల్లి సత్యంబాబు, లయన్స్ జిల్లా కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్‌టెంపుల్‌లో మాఘమాసం పూజలు




*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*
దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వేంచేసియున్న శ్రీవిజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో మాఘమాసం పూజలు కొనసాగుతున్నాయి. గత నెల 10వ తేదీ నుంచి ఈ నెల 12వ తేదీ వరకు జరుగుతున్నాయి. శ్రీఛాయా ఉషా పద్మిని సమేత సవిత్రు సూర్యనారాయణ స్వామి వారికి ప్రీతిగా ప్రతీ రోజు సూర్యనమస్కార కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రధాత అయిన సూర్యనారాయణ స్వామివారి ఆరాధన వల్ల పరిపూర్ణమైన ఆయురారోగ్యఆలు కలుగుతాయని అర్చకులు తెలిపారు.

## పేదరిక నిర్మూలనే నరేంద్రమోడీ లక్ష్యం

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్



*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*
దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా నరేంద్రమోడీ పనిచేస్తున్నారని, పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆయన రోజుకి 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నారని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో లాబార్ధి సంపర్క్ అభియాన్, శక్తివందన్ అభియాన్ కార్యశాల నిర్వహించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకం కింద దేశంలోని రూ.80 కోట్ల మందికి పైగా ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా దేశంలో నాలుగు కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు నిర్మించారని, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పది లక్షల రూపాయల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని, ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలోరూ.11 కోట్లకు పైగా మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి ద్వారా 12 కోట్ల మంది రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి సతీష్, నూకల వెంకటనారాయణ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జంపన సీతారామరాజు, చింతలచెర్వు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, భూక్యా శ్రీనివాస్ నాయక్, దోమల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాచుపామును పట్టుకున్న స్నేక్‌రెస్క్యూ టీం



*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఎస్‌సీబీనగర్‌లో బరిగల ప్రవీణ్ ఇంటి సమీపంలో ఓ పెద్ద తాచుపాము వచ్చింది. దీంతో ప్రాణధార ట్రస్ట నిర్వాహకుడు, మున్సిపల్ స్నేక్ రెస్క్యూ సంతోష్‌కి సమాచారం ఇవ్వగా వెంటనే చేరుకొని పాముని చాకచక్యంగా పట్టి స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం అడవిలోపామును వదిలారు.

## బదిలీపై వెళ్తున్న రమణారెడ్డికి సన్మానం

*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*
ఎస్‌అండ్‌పీసీలో ఏరియా ఎస్ఎస్‌వోగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న రమణారెడ్డిని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా బదిలీపై వచ్చిన శంకర్‌ని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సెక్యూరిటీ గార్డు జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, షిఫ్ట జమేదార్ నారాయణమూర్తి, చంద్రశేఖర్, హనోక్ రాజు, రమేష్ బాబు, త్రిపాటి, సురేష్, జనార్ధన్ సీతారాం, చంద్రమోహన్, మల్లికార్జున్‌రావు, శ్రీనివాస్, సుధాకర్‌రావు, సీహెచ్ శ్రీనివాస్, సంపత్ కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ కాలేజీని సందర్శించిన ఎమ్మెల్యే




*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*
పాల్వంచలో ఉన్న కాకతీయ యూనివర్సిటీ అనుబంధ మైనింగ్ కళాశాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంగళవారం సదిర్శంచారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి కళాశాల సమస్యలపై చర్చించారు. ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దార్ వినయ్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఉన్నారు.

## యూపీఎస్ పాఠశాలలో వాటర్‌బాటిళ్లు పంపిణీ





*చంద్రుగొండ, మార్చి 5 - ప్రభాతవార్త:*
మండలంలోని గానుగపాడు యూపీఎస్ పాఠశాలలో మంగళవారం సింహాద్రి జన్మదిన వేడుకలు సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు అభిమానులు. గానుగపాడు యూపీఎస్ పాఠశాలలో మంగళవారం సింహాద్రి అభిమాని పణితి కాంతారావు ఆధ్వర్యంలో ఖమనమం రోటరీ నగర్ రాజరాజేశ్వరి ఆలయ కమిటీ మెంబర్ సిత్తారు సింహాద్రి యాదవ్ 51వ పుట్టినరోజు పాఠశాలలోనే సుమారు 70 మంది విద్యార్థులు గాను వాటర్ బాటిళ్ల ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేయడంతో పాటు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందు వరుసలో ఉన్న సింహాద్రి అన్న ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆయన జన్మదినం సందర్భంగా రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పాఠశాల ఉపాధ్యాయుల అధ్యక్షతన ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని పణితి భాస్కర్, నిరుడు నరేందర్‌కుమార్, కోంద్రు జగదీష్, బర్గడి రాంబాబు, పణితి శ్రీకాంత్, పణితి శేఖర్, తీట్ల సుమంత్, ఉగం గోపాలరావు, ఉగం ఆదినారాయణ, మాధవరావులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ జనరల్ సెకట్రరీకి సన్మానం



*జూలూరుపాడు, మార్చి 5 - ప్రభాతవార్త:*
జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరీ కొదుమూరి కోటేశ్వరరావును జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు నున్నా కృష్ణయనయమ, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు అరిగెల నరసింహారావు, టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బానోత్ నవీన్ రాథోడ్, జిల్లా ఎస్టీ సెల్ సెక్రటరీ గూగులోత్ శ్రీనివాసరావు, మండల సేవా దళ్ అధ్యక్షుడు కిషన్ నాయక్, దర్మరాజుల వెంకటనారాయణ, భూక్యా అమృనాయక్, మద్దిశెట్టి వంశీ, రామిశెట్టి వీరయ్య, ముల్లపాటి అప్పారావు, మంగ్యా, బదావత్ రమేష్, భూక్యా చందు, బదావత్ సామ్య, సాయి, మంగ్యానాయక్‌లు పాల్గొన్నారు.




## నేడు లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్దిదారులు 135 మందికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో అందజేయనున్నారు. అర్హులైన లబ్దిదారులకు స్థానిక బస్టాండ్ సమీపంలోని రైటర్‌బస్తీలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఉదయం 8.30 గంటలకల్లా చేరుకోవాలని అధికారులు సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో 62, కొత్తగూడెం మండలంలో 41 మందికి, చుంచుపల్లి మండలంలో 32 కలిపి మొత్తం 135 చెక్కులు పంపిణీ చేయనున్నామన్నారు.

## గిరిజనే సంక్షేమ గురుకుల మహిళా కాలేజీలో ప్రవేశాలకు ఆహ్వానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 5 - ప్రభాతవార్త:*



స్థానిక డిగ్రీ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.రాజేశ్వరి తెలిపారు. డిగ్రీ కళాశాల సెక్రటరీ సీతాలక్ష్మీ ఆదేశాల మేరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మహిళా గురుకుల కళాశాలలో చేరేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని, వెబ్‌సైట్‌లో టీజీయూజీసెట్ 2024 నోటిఫికేషన్ సందర్శించాలని, ఈ నెల 2 నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవానలి చెప్పారు. ఏప్రిల్ 28వ తేదీన కామన్ ఎంట్రెన్స్ పరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగాలను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలి



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 5 - ప్రభాతవార్త:*
డీఎస్సీ 2024 ప్రకటనలో ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని టీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు బానోత్ రాములు నాయక్ డిమాండ్ చేశారు. నూతన తెలంగాణ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపద్యంలో ఏజెన్సీ డీఎస్సీ, జనరల్ డీఎస్సీ రెండు రకాల నోటిఫికేషన్లు ప్రకటించకుండా జనరల్ డీఎస్సీని ప్రకటించడం మూలంగా షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో టీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంపై నేడు అవగాహన సదస్సు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 5 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం పరిధిలోని ఆరు మండలాలైన కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, పాల్వంచ మండలాలకు చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, మండలస్థాయి అధికారులు, మండల పరిషత్ అధికారి, తహసీల్దార్, హార్టికల్చర్ అధికారి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, విద్యుత్‌శాఖ ఇంజనీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ, ప్రాథమిక సహకార సంఘం సీఈవోలకు గురువారం ఉదయం 11.30 గంటలకు స్థానిక లోతువాగు రైతువేదికలో ఆధునిక వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అంటే దృశ్య శ్రవణ విధానం ద్వారా హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిసానతరని, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖాధికారులు పాల్గొంటారని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులు కోరారు.

# మున్నూరుకాపు తప్పడు కులధృవీకరణ పత్రాలను వెంటనే రద్దు చేయాలి

**- అవి జారీ చేయడానికి సహకరించిన వారందరరిపై తగు చర్యలు తీసుకోవాలి**

**- తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమసంఘం అధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్**





*పాల్వంచ, మార్చి 5 - ప్రభాతవార్త:*
మున్నూరు కాపు తప్పుడు కులధృవీకరణ పత్రాలను వెంటనే రద్దు చేయాలని, అవి జారీ చేయడానికి సహకరించిన వారందరిపై తగు కఠిన చర్యలు తీసుకుఓవాలని తెలంగాణ మున్నూరుకాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు. పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం నుంచి మున్నూరు కాపు కుల ధృవీకరణ పత్రాలు మున్నూరు కాపు కులస్తులకు కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపటననం జిల్లాల నుంచి వలస వచ్చిన తూర్పు కాపు, ఇతర కులాల వారికి జారీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది డిసెంబర్ నెలలో ఐదు కుల ధృవీకరణ పత్రాలు నంబర్ 1 అప్లికేషన్ నంబర్ సీడీఎన్022329122776, పేరు: యచ్చర్ల చంద్రశేఖర్, తేదీ: 23.12.2023, ఇలా మొత్తం ఏడు అప్లికేషన్లపై ధృవీకరణ పత్రాలు మంజూరు చేశారని, ఏడుతప్పుడు కులధృవీకరణ పత్రాలు ఇచ్చారన్నారరు. వీరిలో కొంచడ, నడిమింటి అపూ ఇంటి పేరు గల అరదల గ్రామం పాలకొండ మండలం శ్రీకాకుళం జిల్లా అని, జిల్లా కలెక్టర్ తక్షణమే సనపందించి ఈ తప్పుడు మున్నూరు కాపు కుల ధృవీకరణ పత్రాలను వెంటనే రద్దు చేయాలని అన్నారు. తప్పుడు ధృవీకరణ పత్రాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 2018వ సంవత్సరానికి ముందు పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం నుంచి మున్నూరు కాపు కులదృవీకరణ పత్రం పొందాలంటే ఆ కార్యాలయంలో ఉండే దళారులతో మాట్లాడుకొని ఒక్కొక్క కుల ధృవీకరణ పత్రానికి రూ.30 వేలు నుంచి రూ. 40 వేల వరకు వసూలు చేస్తున్నారని, ఈ పరిస్థితిని మేము చక్కదిద్ది ఆ తర్వాత 2023 వరకు ఎటువంటి డబ్బులు ఇవ్వకుండా నిజమైన మున్నూరుకాపులకు మాత్రమే కులధృవీకణ పత్రాలు మంజూరు అయ్యేలా చూశామన్నారు. కానీ గత నాలుగు నెలల నుంచి మళ్లీ పాత పరిస్తితినే వచ్చిందని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తప్పుడు మున్నూరుకాపు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, వాటిని వెంటనే రద్దు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఆనంద్‌పటేల్, మెడిశెట్టి సాంబశివరావు పటేల్, తోట ప్రవీణ్ పటేల్,తోట లోహిత్ సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడా పాఠశాలలో ఎంపికలను ప్రారంభించిన ఏటీడీవో చంద్రమోహన్



*పాల్వంచ రూరల్, మార్చి 5 - ప్రభాతవార్త:*
రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనర్, ప్రాజెక్టు ఆఫీసర్ భద్రాచలం ప్రతీక్‌జైన్, డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి గిరిజన సంక్షేమ పాటశాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మోడల్ క్రీడా పాఠశాలల బాలురు కిన్నెరసాని, బాలికలు కాచినపల్లిలకు 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కోసం తొలిరోజు మంగళవారం ఎంపికలు నిర్వహించారు. కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలలో దమ్మపేట ఏటీడీఏ చంద్రమోహన్ ఎంపికలను ప్రారంభించారు. బాలబాలికలు 200 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ సహాయ అధికారి చంద్రమోహన్, జిల్లా క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఏఎస్‌వోలు కొమరం వెంకటనారాయణ, నాగేశ్వరరావు, బి.రాంబాబు, పాఠశాల హెచ్‌ఎంలు చందు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బుగ్గ వెంకటేశ్వర్లు, పీడీలు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, కే.వెంకటేశ్వర్లు, పి.రాంబాబు, వెంకటేశ్వర్లు, డి.రవి, ఎం.రాంబాబు, కృష్ణారావు, కోచెస్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ క్లబ్, వనితా క్లబ్ ప్రమాణ స్వీకారం







*పాల్వంచ, మార్చి 5 - ప్రభాతవార్త:*
పాల్వంచ వాసవీ క్లబ్, వనితా క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పాల్వంచ మున్సిపల్ ఆఫీస్ రోడ్‌లో ఉన్న జీఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. చలువాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మీ, వాసవీ క్లబ్ అంతర్జాతీయ నాయకుడు తాటికొండ సురేష్‌ల ఆధ్వర్యంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగింది. అంతర్జాతీయ ఉపాధ్యాక్షులు గంగిశెట్టి జగదీషన, ఉభయ జిల్లాల గవర్నర్ గుమ్మడివెల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు, వరప్రసాద్, దారా నరసింహారావు, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవీక్లబ్ అద్యక్షుడిగా గూడెపు శ్రీనివాస్, కార్యదర్శి మహంకాళి సాయి, కోశాదికారిగా ఉమాశంకర్, వనితవాసవీ క్లబ్ కార్యవర్గం అధ్యక్షులుగా దుర్గా, సెక్రటరీ పొన్నూరు శ్రీదేవి, ట్రెజరర్ అరవపల్లి లక్ష్మీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని జరిపించారు.

## బంజారాకాలనీ వాసుల కరెంట్ కష్టాలు తీరుతున్నాయి

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**



*పాల్వంచ, మార్చి 5 - ప్రభాతవార్త:*
శ్రీనివాసకాలనీ - బంజారా కాలనీ నివాసుల కరెంట్ కష్టాలు త్వరలో తీరనున్నాయని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు శ్రీనివాసకాలనీ, బంజారాకాలనీకి చెందిన 150 మంది గృహ యజమానులకు వ్యక్తిగత విద్యుత్ మీటర్లు మంజూరు అయ్యాయి. విద్యుత్ సిబ్బంది మీటర్లను పెట్టించే ప్రక్రియ మొదలైన సందర్భంగా కొత్వాల పాల్గొని పూజలు చేశారు. మీటర్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బీఎన్ చారీ, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, గండు భరత్, ఆలకుంట శోభన్, మారుతి వెంకటేశ్వర్లు, గంగధారి పుల్లయ్య, చంద్రకళ, బేబీ పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి ఎస్‌హెచ్‌వోగా ట్రైనీ ఐపీఎస్

**- బాధ్యతలు చేపట్టిన విక్రాంత్‌కుమార్ సింగ్**



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 5 - ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలం ఎస్‌హెచ్‌వోగా ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ కుమార్‌సింగ్‌ను నియమించారు. ఈ మేరకు మంగళవారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో తన పదవీ బాధ్యతలు చేపట్టారు. ట్రైనింగ్ పిరియడ్‌లో భాగంగా మూడు నెలల పాటు స్టేషన్ బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, శాంతిభద్రతల నిర్వహణ పలు అంశాలను స్వయంగా చేపట్టనున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆయన ఢిల్లీలో స్థిరపడానదరు. తండ్రి విశ్రాంత న్యాయమూర్తి కాగా సోదరుడు ప్రస్తుతం న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్నారు. విక్రాంత్ 2015లో ఢిల్లీలో కంప్యూటర్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. 2022 సివిల్స్ సర్వీసెస్‌లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. యూపీఎస్సీలో గతంలో ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్ సర్వీస్ ఇండియన్ సివిల్ అకౌంట్ సర్వీస్‌కు సైతం ఎంపికైనట్లు వివరించారు.

## ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచి కమిటీ ఏర్పాటు

*కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త:*
సింగరేణిలో ప్రాతినిధ్య కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా బ్రాంచి కమిటీని మంగళవారం ప్రకటించారు. ఏరియా ఉపాధ్యక్షుడిగా ఎండీ రజాక్ తో పాటు బ్రాంచి సెక్రటరీలుగా బట్టి విక్రమార్కండేయ, సైమన్, అశోక్, క్రాంతికుమార్, సీహెచ్ నాగరాజు, జాయింట్ సెక్రటరీలుగా బిక్షపతి, బాలు నాయక్, నవీన్, నాగప్రకాష్, శంకర్, ట్రెజరర్‌లుగా భీముడు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గౌస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కోటేశ్వరరావు, లక్ష్మణ్ రావు, ఐమన్స్, సమ్మయ్య, కిరణన, రుషేశ్వర్,ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్లుగా ప్రసాదరావు, తిరుమలరావు, శ్రీను, గోవర్ధన్, రెడ్డి, మురళీకృష్ణ, చిరంజీవి, సతీష్, మురళీకృష్ణ, శంకర్, జోసెఫ్, శ్రీనివాస్, వెంకటస్వామి, రాజశేఖర్, ఈశ్వర్, రమాకాంత్, శంకర్, నవీన్, కొమరయ్య, వెంకటేశ్వరరావు, దొంతబోయిన శ్రీనివాస్,రమేష్,హనూప్‌రాజ్‌లను నియమించారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

*ములకలపల్లి, మార్చి 5 ప్రభాతవార్త :*
మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీడీవో భారతి, సీడీపీవో జ్యోతిలు ఆకాంక్షించారు. గుడ్‌షప్పర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల్లో విధులు నిర్వహించే మహిళలకు శాలువాలతో సత్కరిం చారు. మహిళలు తలుచుకుంటే అన్ని రంగాల్లో రాణిస్తారని, మహిళలు తమను తాము బలహీనులుగా భావించుకుం టున్నారన్నారు. సమాజాన్ని సన్మార్గం లో నడపాలంటే అది మహిళలతోనే సాధ్యమవుతుందన్నారు. బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మహిళలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో సీత, కానిస్టేబుల్ అశ్విని, డీసీసీబీ క్లర్క్ స్వాతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సామ్రాజ్యం, సుందరి, సిస్టర్స్ నిర్మల, దీప్తి, రాజ్యం, సంస్థ సిబ్బంది నాగరాజు, సుజాత, ముత్యం, బాలరాజు, వెంకటలక్ష్మి, సందీప్, సాగర్ పాల్గొన్నారు.

## వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే

*పాల్వంచ, మార్చి 5 - ప్రభాతవార్త:*



మహిళా దినోత్సవం ముందస్తు వేడుకల సందర్భంగా మున్సిపల్ మహిళా సిబ్బంది, డ్వాక్రా గ్రూపు మహిళల ఆటల పోటీలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, బండి నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కొమ్రరాజు, విజయ్, ఓలపల్లి రాంబాబు, ఇమ్మాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేందుకు కృషి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



పాల్వంచ, మార్చి 5 - ప్రభాతవార్త: పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరపకపోవడం విచారకరమని, దీనిపై ఎన్నికల నిర్వహణకు తనవంతు కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీపీఎస్‌లో ఒక కొత్త యూనిట్ మంజూరుకు, బయ్యారంలో ఉక్కు కర్మాగారంకు బదులు పాల్వంచలో ఎన్ఎండీసీని తిరిగి తెరిపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలం పర్యటన సందర్భంగా ఆయన దృష్టికి వీటిని తీసుకెళ్తానని అన్నారు. పాల్వంచలో వంద పడకల ఆస్పత్రి, దయాలసిస్ సెంటర్, కాకతీయ యూనివర్సిటీని జేఎన్‌టీయూగా మార్పు, సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటు ఏర్పాటు తదితర వాటిని సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐజిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, తహసీల్దార్ వినయ్, మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, పద్మజ, సుధాకర్, యర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ గ్యారెంటీ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**- ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్లు సేకరణ**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 5 - ప్రభాతవార్త: ప్రజాపాలన సేవా కేంద్రాల సాఫ్ట్‌వేర్‌పై జిల్లా, అడిషనల్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్‌శాఖ కార్యదర్శి, సీజీజీ హెడ్ చర్చించారు. అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి విద్యుత్‌శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్‌లో వివరాలు నమోదుపై కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. కలెక్టర్‌తో పాటు డీఆర్‌డీవో పీడీ విద్యాచందన, జెడ్పీ సీఈవో ప్రసూనరాణిలు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతీ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అదే విధంగా మున్సిపాలిటీల్లో అవసరమైన మేర ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వం 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.



## భద్రాచలం వాసికి డాక్టరేట్ ప్రదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎస్సై గుజ్జు పుల్లదాస్ కుమారుడు గుజ్జు శివకృష్ణకు సాటిలైట్ ఇమేజ్నరీ ఎనాలసిస్ రంగంలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. చెన్నైలోని బీఎస్ అబ్దుర్ రెహమాన్ క్రెసెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో డైరెక్టర్ జనరల్ సీఎస్ఐఆర్, సెక్రటరి డీఎస్ఐఆర్ డా.కలై సెల్వి చేతులమీదుగా పట్టా అందుకున్నారు. పరిశోధనల మీద ఆసక్తితో బీఎస్ అబ్దుర్ రెహమాన్ క్రెసెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీలో పీహెచ్‌డీలో ప్రవేశం పొంది డా.ఎన్.ప్రకాష్ ఆధ్వర్యంలో సాటిలైట్ ఇమేజ్నరీ ఎనాలసిస్ రంగంలో పరిశోధన పత్రాలు ప్రచురించి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత గుజ్జు శివకృష్ణ మాట్లాడుతూ .. సాటిలైట్ ఇమేజ్నరీ ఎనాలసిస్ రంగంలో డాక్టరేట్ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ఉత్కంఠ భరితంగా సాగిన అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న రాజీవ్‌గాంధీ మూడవ అంతరాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో మంగళవారం పర్ణశాల లెవెన్, ఫెస్టిసైడ్స్ లెవెన్, ఆర్ఆర్‌పీ లెజెండ్స్ జట్లు విజయం సాధించాయి. ముందుగా ఫెస్టిసైడ్స్ లెవెన్, నందన్ లెవెన్ జట్లు తలబడ్డాయి. నిర్ణీత 10 ఓవర్లలో ఫెస్టిసైడ్స్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 91 పరుగులు సాధించారు. నందన్ లెవెన్ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 63 పరుగులు సాధించి ఓటమి పాలయ్యారు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా గని ఎంపికయ్యాడు. మరొక మ్యాచ్‌లో వంశీ రాయల్స్, పర్ణశాల లెవెన్ జట్టుతో తలపడింది. ముందుగా వంశీ రాయల్స్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 44 పరుగులు చేశారు. దానికి ప్రతిగా పర్ణశాల జట్టు 8 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 48 పరుగులు చేసి విజయం సాధించారు. పర్ణశాల జట్టులోని శివ 15 పరుగులు, శివరాం రెండు వికెట్లు తీశారు. ఈ జట్టులోని శివకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్



అవార్డు దక్కింది. వేరొక మ్యాచ్ ఆర్ఆర్‌పీ లెజెండ్స్, స్పైడర్ లెవెన్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్ ఆద్యంతం చాలా ఉత్కంఠ భరితంగా సాగింది. చివరకు ఆర్ఆర్‌పీ లెజెండ్స్ జట్టు ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్ఆర్‌పీ లెజెండ్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 68 పరుగులు సాధించారు. 69 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన స్పైడర్ లెవెన్ జట్టు 11 జట్టులోని అక్షయ సాయి 27 పరుగులు దేవాన్ 11 పరుగులు సాధించారు. ఆర్ఆర్‌పీ జట్టులోని నరసయ్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో పొలమూరి బసవరాజు, తెల్లం నరేష్, కాపుల శ్రీను (ఏసు), అలీం, మణికంఠ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో గల గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏఎల్‌పీ, టెక్నీషియన్, ఆర్‌పీఎఫ్, గ్రూప్ -డీ, ఎన్‌టీపీసీ), స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (సీజీఎల్, సీపీవో, సీహెచ్ఎస్ఎల్, ఎంటీఎస్, జీడీ కానిస్టేబుల్) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు ప్రిపరేషన్ కోసం అనుభవజ్ఞులైన నిపుణులచే అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున 10వ తరగతి, ఆపైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల 7వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల గిరిజన భవనం నందు హాజరుకావాలని ఆయన అన్నారు. ఎక్కువ సంఖ్యలో గిరిజన నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే అసిస్టెంట్ లోకో పైలెట్ రైల్వే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆధార్‌కార్డు, కులం ఆదాయం, ఏఎల్‌పీ రిజిస్ట్రేషన్ చేసుకున్న పత్రాలతో ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు భవిత సెల్, ఐటిడిఏ భద్రాచలం 6302608905, 8143840906 ఫోన్‌నెంబర్లను సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిఐవో

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలంలోని ఎం పీ బంజర గ్రామంలో ఇంటింటా పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంగళవారం



జిల్లా ఇమ్యూనైజేషనల్ అధికారి డా.బీ.బాలాజీనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఇంటిని సందర్శించి 0 -5 సంవత్సరాలలోపు పిల్లలు ఎవరైనా ఉంటే చుక్కల మందు పొందకపోతే తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిందిగా పేర్కొన్నారు. ఎడమ చేతికి మార్కింగ్ చేయడం, వలస కూలీలను గమనించడం, పోలియోపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నాగభూషణం, డా.ఎం.లక్ష్మీసాహితి, సీహెచ్‌వో ఎం.సత్యా మణి, సోమ్లం, హెచ్ఈవో రంగారావు పాల్గొన్నారు.

## 'అధికారి'పై ఇంటిలిజెన్స్ ఆరా..

**- 'వార్త' కథనానికి స్పందించిన అధికారులు**

**- రంగంలోకి దిగిన ఇంటిలిజెన్స్... కదలనున్న డొంక...**




కొత్తగూడెం, మార్చి 5 - ప్రభాతవార్త: "సుజాతనగర్ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సదరు అధికారి చేస్తున్న వసూళ్లతో విస్తు చెందిన ప్రజలు ఈ అధికారి మాకొద్దుబాబోయ్ అంటూ చెప్తున్నారు... సదరు అధికారి సంతకానికో రేటు చొప్పున వసూలు చేయడం, అనుమతులు ఇచ్చే విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.. అంటూ 'ప్రభాతవార్త' దినపత్రికలో ఈ నెల 4వ తేదీన ప్రచురితమైన 'ఈ అధికారి మాకొద్దు' అనే కథనాన్ని ప్రచురితం చేశారు. ఈ కథనానికి ఇంటిలిజెన్స్ అధికారులు స్పందించారు. వెంటనే రంగంలోకి దిగారు. అసలు వాస్తవాలు ఏంటి.. సదరు అధికారి వసూళ్లకు పాల్పడుతున్నారా.. లేదా... అవినీతి అక్రమాలు.. సంతకాలు చేసే విషయంలో సదరు అధికారి వ్యవహరిస్తున్న తీరు... తహసీల్దార్ కార్యాలయంలో అసలు ఏం జరుగుతోంది.. అనే విషయాలపై పూర్తిస్థాయిలో ఆరా తీయనున్నట్లు తెలుస్తోంది. సదరు అధికారికి ఎవరు సహకరిస్తున్నారు... కిందిస్థాయి సిబ్బంది సహాయ సహకారాలు ఎలా ఉన్నాయి... అసలు వాస్తవాలు ఏంటో తెలుసుకునేందుకు రంగం సిద్ధమైనట్లు అవగతమైంది. ఏది ఏమైనా కానీ సదరు అధికారి అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట పడనుందా... లేదా సదరు అధికారిపై కలెక్టర్ శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నారా అనే విషయాలు ఈ విచారణ నివేదిక తర్వాత తేలనున్నాయి.

## ఐటిడిఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కొల్లు దామోదర్‌రావు మంగళవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా పీవో ఆర్డీవోను అభినందిస్తూ గిరిజన గ్రామాల్లో రెవెన్యూకు సంబంధించిన ఏమైనా భూ సమస్యలు గానీ, గిరిజనులు భూ సమస్యలు ఏమైనా ఉంటే గిరిజనులకు ఇబ్బంది కలుగకుండా తప్పనిసరిగా పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని ఆర్డీవోకు సూచించారు.



## లహరి ఏసి బస్సులను ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, మార్చి5, (ప్రభాతవార్త):- ఖమ్మం నూతన కలెక్టరేట్‌లో మంగళవారం నాలుగు నూతన లహరి ఏసి బస్సులను వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 20బెర్త్‌లు, 22సీట్లతో కూడిన బస్సుల్లో అత్యాధునిక సదుపాయాలతో సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని ప్రయాణికులకు అందించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. ఖమ్మంజిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ రిబ్బన్‌ను కట్ చేసి లహరీ బస్సులను ప్రారంభించారు. సురక్షితమైన సుఖవంతమైన సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని పొందడానికి ప్రజలు ప్రయాణికులు ఆర్టీసి సర్వీసులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఉమ్మడి ఖమ్మంజిల్లా రీజినల్ మేనేజర్ వెంకన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్, ఖమ్మం, మణుగూరు డిపో మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాంనారాయణను పరామర్శించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం కార్పొరేషన్, (ప్రభాతవార్త): టియుడబ్ల్యూజె(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణను రాష్ట్ర రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. మంగళవారం రాపర్తి నగర్‌లోని రాంనారాయణ ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాంనారాయణ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పొంగులేటితో పాటు పలువురు జర్నలిస్టులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను నారాయణ పొంగులేటి దృష్టికి తీసుకు వచ్చారు. హెల్త్‌కార్డులు లేక క్యాష్‌లెస్ వైద్యం అందక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటయ్యే విధంగా హెల్త్‌కార్డులను మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య ప్రధానమైందని ఇండ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరగా స్పందించిన మంత్రి పొంగులేటి హెల్త్‌కార్డులు, ఇండ్ల స్థలాల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. పొంగులేటి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయబాబు, బొర్రా రాజశేఖర్, స్వర్ణకుమారి, టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు,



రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, సామినేని, మురారి, ఖదీర్, గోగిరెడ్డి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయు జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, మొహినుద్దీన్, ఎం.పాపారావు, శ్రీనివాస్, వై.మాధవరావు, రమేష్, భూపాల్, మహేందర్, కళ్యాణ్, జనార్ధనాచారి, సాగర్, సత్యనారాయణ, నామపురుషోత్తం, మేడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### నగర మేయర్ పరామర్శ

ఖమ్మం నగర మేయర్ పునుకోలు నీరజ రామబ్రహ్మంతో పాటు సిపియం జిల్లా ఇంచార్జి కార్యదర్శి ఎర్ర శ్రీకాంత్, వై.విక్రమ్, రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియుడబ్ల్యూజె ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.ఆనంద్, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, పిల్లిరాజుతో పాటు కరీంనగర్ జిల్లా చెందిన ఐజేయు నాయకులు రాంనారాయణను పరామర్శించారు.

## మిర్చి మార్కెట్లో మధ్య దళారి దోపిడిని అరికట్టాలి

**ఖమ్మంలో మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయం ముట్టడి**

**సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీల డిమాండ్**

కార్పొరేషన్, మార్చి5, (ప్రభాతవార్త): ఖమ్మం మంత్రి తుమ్మలనాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తున్న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతుకు ఖమ్మంజిల్లా కమిటి ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహించిందని జిల్లాల్లో రైతులు తిరగబడితే బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత ప్రభుత్వానికి ఉన్నదని అదే తరహాలో కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేక కార్యక్రమాలు చేయవద్దని రైతులకు మద్దతు ధర కల్పించి స్వామినాదన్ సిఫారసులను అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని వారు కోరారు. అదే విధంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శివర్గ నాయకులు ఆవునూరి మధు మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో రైతాంగ



ఉద్యమాలు ఒక పక్క జరుగుతాయన్నారు. ఎంఎస్పీ చట్టం తేవాలని రైతాంగానికి మద్దతు ధర కనీసం క్వింటాకు 30వేలు రూపాయలు నిర్ణయించాలని వారు తెలిపారు. అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు దేవిడ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత వాగ్దానాలను అమలు చేయాలని వారు కోరారు. తక్షణమే రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీని చేసి బ్యాంకుల ద్వారా కొత్త రుణాలను అందించాలని వారు అన్నారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పంటను ఖమ్మం మార్కెట్‌లోకి తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు. మార్కెట్‌లో ఉన్న వ్యాపారులు రైతులను నిలువునా దోపిడి చేస్తూ మార్కెట్ మాయాజాలంతో రైతులు విలవిల కొట్టుకుంటున్నారు. మార్కెట్లో ఉన్న వ్యాపారులు రైతులను నిలువునా దోపిడి చేస్తూ మార్కెట్ మాయాజాలంతో రైతులు విలవిల కొట్టుకుంటున్నారు. క్వింటా మిర్చికి జెండా పాట 22వేలు పాడితే అలా కొనకుండా దాన్ని 14 నుండి 16వేల రూపాయలకు ఖరీదు చేస్తున్నారని రైతులను అనేక రకాలుగా ఇబ్బందికి గురిచేస్తున్నారని వారు తెలిపారు. ఖమ్మం మార్కెట్‌లో జరుగుతున్న మధ్య దళారుల రూపంలో విచ్చలవిడిగా మాఫియా జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బద్దూరి వెంకటరామిరెడ్డి, ప్రకాష్ ప్రజల మహిళా సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మంగ జిల్లా కార్యదర్శి వై.జానకి, జిల్లా నాయకులు ఐ వెంకన్న, జి.రమేష్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్‌రావు, ఎస్‌కె.సుబహాన్, శ్రీకాంత్, షబ్బీర్, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్, సర్వేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు చేరుకున్న పోలీస్‌జాగిలం

క్రైం, ఖమ్మం, మార్చి5, (ప్రభాతవార్త):- నేరదర్యాప్తు సమయంలో పోలీసు జాగిలాల సేవలు ఎంతో కీలకమని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పేర్కొన్నారు. మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటిలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో పేలుడు పదార్థాలను కనుగొనడంలో హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎస్‌కె.పాషా ప్రత్యేక శిక్షణలో 8నెలలుపాటు కఠోర శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు చేరుకున్న కొకర్ స్పానియల్ జాతికి చెందిన 10నెలల పూనమ్ అనే జాగిలాన్ని పోలీస్‌కమీషనర్ అభినందించారు. ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలాలు సంక్లిష్టమైన కేసుల పరిశోధన, చేదనలో అత్యంత కీలక పాత్ర వహించేలా విధుల్లో మరింత ప్రతిభ కనబరుస్తాయని తెలిపారు.

మొయినాబాద్ శిక్షణ కేంద్రంలో 21జాగిలాలకు 8నెలలపాటు 28మంది హ్యాండ్లర్స్ ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 21 జాగిలాలలో ప్రధానంగా లాబ్రడార్, జర్మన్ షెపర్డ్, బెల్జియం, మాలినాయిస్, కాకర్‌స్పానియల్, గోల్డెన్ రిట్రీవర్ జాతులకు చెందినవి ఉన్నాయని హ్యాండ్లర్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.






## రక్తదానం చేసి చిన్నారులను ఆదుకోండి

**తలసేమియా చిన్నారులకు మందులు పంపిణీలో అతిథులు**

కార్పొరేషన్, మార్చి5, (ప్రభాతవార్త):- అత్యవసర చికిత్సలకు ప్రమాదాల సమయంలో రక్తం దొరకడం చాలా కష్టంగా ఉంటుందని అలాంటిది తలసేమియా చిన్నారులకు 10-20రోజులకు ఒకసారి రక్తం సేకరించి ఎక్కించడం సాధారణ విషయం కాదని ఏఆర్ఏసిపిలు ఎన్.నర్సయ్య, సునీల్‌సింగ్‌లు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సంకల్ప స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో తలసేమియా చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో 100ల మంది చిన్నారులకు అవసరమైన రక్తాన్ని సేకరించి అందించడం గొప్ప విషయమని అన్నారు. వేసవి కాలంలో దాతలు ముందుకు వస్తేనే చిన్నారుల జీవిత కాలం పెరుగుతుందని వారు అన్నారు. మాజీ కార్పొరేటర్ చావా నారాయణ మాట్లాడుతూ యువతలో సేవాగుణం పెరగాలని అన్నారు. తలసేమియా చిన్నారుల కోసం తాము రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేసేందుకు ముందుంటామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని చిన్నారుల కోసం త్వరలోనే రక్తదాన శిభిరం ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంకల్ప సేవలకు అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వి.నారాయణమూర్తి, సునీత సంస్థ ఉపాధ్యక్షురాలు, పి.పావని, పి.ఉదయ్‌కుమార్, పి.రవిచందర్, అనిత తదితరులు పాల్గొన్నారు. 6

## శెట్టిరంగారావును పరామర్శించిన నగర మేయర్

కార్పొరేషన్, మార్చి5, (ప్రభాతవార్త):- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టిరంగారావును నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం వారి నివాసం 58వ డివిజన్ లోని



రాపర్తినగర్ నగర్‌కు వెళ్లి పరామర్శించారు. రంగా రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర స్థాయి కరాటేపోటీల్లో రెజోనెన్స్ ఇన్నో విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యావిభాగం, మార్చి5, (ప్రభాతవార్త):-



ఖమ్మంలో సుమన్‌షోటోఖాన్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన పాఠశాల విద్యార్థుల కరాటే పోటీలలో ఖమ్మంనగరంలోని విడిఓస్ కాలనీ, రెజొనెన్స్ ఇన్నో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రతిభను కనబరిచారు. ప్రముఖ సినీ హీరో డా.సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు అభినందించారు.




# మహిళా శక్తి ఎంతో గొప్పది

**-మణుగూరు ఏరియాలో మహిళా క్రీడాపోటీలను ప్రారంభించిన సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :*

మహిళా శక్తి ఎంతో గొప్పదని, నేటి మహిళలు మగవారితో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి అన్నారు. ఆమె మంగళవారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని భద్రాద్రి స్టేడియం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని రెట్టింపుచేస్తాయని, మహిళల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సింగరేణి ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడాపోటీలకు మహిళల నుంచి విశేషస్పందన లభించడం సంతోషదాయకమన్నారు. ఈనెల 7న విజేతలకు మహిళా దినోత్సవం వేడుకల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఇల్లందు లేడీస్క్లబ్ సభ్యులు వీసం రమ, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్వెస్లీ, సేవా సభ్యులు జమీలాబేగం, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్లో మంగళవారం నిరుపేద ఆడపడుచులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను కలిసిన పినపాక ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలను కలిశారు. పినపాక నియోజకవర్గంలోని ప్రజాసమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. జిల్లాలోనే నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రభాగాన ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణపనులు ప్రారంభించిన ఎంపీపీ

*అశ్వాపురం,మార్చి05,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని బట్టీలగుంపు పంచాయతీలో 5లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను మంగళవారం ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. బట్టీలగుంపు మాజీ సర్పంచ్ బట్టా సత్యనారాయణ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్ అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కుంజా శ్రీను పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెల్దారుపల్లిలో పిహెచ్సి ప్రారంభం

**ఖమ్మం రూరల్, మార్చి05, ప్రభాతవార్త**



వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి ఖమ్మంరూరల్ మండలంలోని తెల్దారుపల్లిలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. పేదవారికి మంచివైద్యం అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పేదలకు భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. అర్ధరాత్రి ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్లు ఉంటారని, వైద్యం అందుతుందనే భరోసా ప్రజలకు ఇవ్వాలన్నారు. ప్రజల అభీష్టం మేరకు ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అభయహస్తం కింద ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే 4 గ్యారంటీలు ప్రజల గుమ్మం చేర్చామన్నారు. ఈనెల 11న భద్రాచలం శ్రీరాముల వారి సన్నిధిలో 5వ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన ప్రతిమాటను తూ.చ తప్పకుండా ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఎస్టీపిఓ నీలోహన, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆపరేటర్లకు నైపుణ్యత పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ గని నందు మంగళవారం కొత్తగూడెం రీజియన్కు చెందిన ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల కోసం నైపుణ్యతా పరీక్షలు నిర్వహించారు. ఈపీ ఆపరేటర్లు సీగ్రేడు నుంచి బీగ్రేడు కోసం నైపుణ్యతా పరీక్షలు నిర్వహించినట్లు ఈ పరీక్షలకు 17మంది ఆపరేటర్లు హాజరైనట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, ఎస్ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఎండ తీవ్రత జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 5 :*



ఎండ తీవ్ర రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా ఉపాధి హామీ పనులు నిర్వహించే కూలీలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన ఎంపీడీవో శ్రీనివాసరావుతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేసవి రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. సక్రమంగా, తప్పులు లేకుండా మస్టర్లు వేయాలని, సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు. ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ వారికి ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి దేవాలయంలో నూతన పట్టువస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి, మేళతాళాలు డప్పు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు శ్రీముత్యాలమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలు అమ్మితే కఠినచర్యలు

*అశ్వాపురం,మార్చి05,ప్రభాతవార్త.*



కిరాణా దుకాణాలలో పాన్షాపుల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినచర్యలు చేపడతామని సీఐ జి అశోక్రెడ్డి హెచ్చరించారు.సోమవారం రాత్రి ఆయన పోలీసు సిబ్బందితో కలసి మార్కెట్ ఏరియాలోని కిరాణా దుకాణాలలో పాన్షాపుల్లో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత గంజాయి లాంటి మత్తుపదార్థాలు చాక్లెట్లు విక్రయించినా సరఫరా చేసినా యువత మత్తుపదార్థాలను సేవించేందుకు ప్రేరేపించినా చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

## గృహజ్యోతి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*అశ్వాపురం,మార్చి05,ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 200యూనిట్లవరకు ఉచిత కరెంటు గృహజ్యోతి పథకాన్ని మంగళవారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఒక ఇంటి యజమానికి జీరో బిల్లు తీసి అందజేశారు.అనంతరం పాయం మాట్లాడుతూ ప్రభుత్వం గృహజ్యోతి పథకంపై ఎంత ఖర్చైనా వెనుకాడకుండా అమలు చేస్తుందని అన్నారు.గృహ అవసరాలకోసం విద్యుత్ శాఖాధికారులు నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని,ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కరెంటు నిలిపివేయరాదని సూచించారు.ప్రభుత్వం అందిస్తోన్న 200యూనిట్ల ఉచిత కరెంటును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్రెడ్డి మణుగూరు డివిజన్ ఎలక్ట్రికల్ ఏడీఈ జీవన్కుమార్ అశ్వాపురం ఏఈ శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్ఎస్ఎమ్ఈ జడ్ ధృవీకరణ పత్రం తీసుకోవాలి



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: ఆయూష్ అసోసియేట్ సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఎమ్ఎస్ఎమ్ఈ జడ్ ధృవీకరణ పత్రాన్ని ప్రతి మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తప్పని సరిగా తీసుకోవాలని ఫైర్‌స్టేషన్ అధికారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఫైర్ స్టేషన్ కార్యాలయంలో ఎమ్ఎస్ఎమ్ఈ జడ్ ధృవీకరణ పత్రం అందించే కార్యక్రమాన్ని స్టేషన్ అధికారితో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యానుఫాక్చరింగ్ యూనిట్ కలిగి ప్రతి ఒక్కరూ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు అందించే ఈ ధృవీకరణ పత్రాన్ని తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ ధృవీకరణ పత్రం కలిగి ఉండటం వల్ల కేంద్ర ప్రభుత్వం అందించే అనేక పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ఈ ధృవీకరణ పత్రాన్ని ఉచితంగా అందిస్తున్నందున అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన శంకర్, గిరిధర్, రాజు, వాసు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ దుర్గా లక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ రాజేశ్; చాంద్ పాషా, నిఖిల్, పవన్, హరీశ్ పాల్గొన్నారు.

## పద్మశాలీల ఆత్మగౌరవం దెబ్బతీస్తే సహించం


ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: రాజకీయ పార్టీల నాయకులు ఎవరైనా పద్మశాలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తే పద్మశాలీలు సహించరని కె.కె.మహిందర్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఇల్లెందు పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటైన సంఘం అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ సిరిసిల్లలో ఎక్కువ శాతం పద్మశాలీ కులస్తులు ఉన్నారని వారంతా కులవృత్తులను నమ్ముకుని జీవిస్తున్నారని తెలిపారు. జీవన విధానంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలు ఆకలి చావులు, ఆత్మహత్యలు పాల్పడుతున్న పద్మశాలీలను ఆదుకోవాల్సింది పోయి ఇష్టానుసారంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పద్మశాలీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కే.కే. మహెందర్‌రెడ్డి బేషరతుగా వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దోమల మహేశ్వర్, ఉపాధ్యక్షుడు సిరిమల్ల రాజు, రమేశ్; ఆడెపు నర్సింహారావు, నాగరాజు, జోగు సతీశ్, రాహుల్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీ వారికి సైతం అవకాశం ఇవ్వండి

ఇల్లెందుఅర్బన్,మార్చి, ప్రభాతవార్త5: ఇటీవల సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్స్‌లో ఓపెన్ విధానంలో విద్యను అభ్యసించిన అర్హులకుఅవకాశం ఇవ్వాలని ఏరియ జీఎం జాన్ ఆనంద్‌కు మంళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ,ఆర్థిక స్తోమంతలేక మధ్యలో చదువు నిలిపివేసి చిన్నచిన్న ఉద్యోగులు చేసుకుంటు ఓపెన్ విధానాల్లో విద్యను అభ్యసించిన ఎందరో యువత ఈ ఉద్యోగ నోటిఫికేషన్‌కోసం ఎదురు చూస్తున్నరన్నారు.దీని దృష్ట్యా మాలాంటి వారికి అవకాశం కలిపించాలని కోరినట్లు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఇల్లందుఏరియా సింగరేణి క్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రిళ్ళ యాదగిరి,గుగులోత్ వీరన్న,మని,రవీంద్రకుమార్,మనోజ్‌కుమార్ ధరియాసింగ్ పాల్గొన్నారు.

## ప్రతి రంగంలో మహిళలు ముందుండాలి : మిన్ని ఆనంద్

ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రభాతవార్త5: నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగ మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండాల్సిన అవరం ఉందని సేవా సమితి అధ్యక్షురాలు మిన్ని ఆనంద్అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకోని మంగళవారం



సైసీఓఎ క్లబ్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మట్లాడుతూ, సింగరేణిలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాలోని మహిళలకు,మహిళా కార్మికులకు సేవా సమితి అధ్వర్యంలో క్రీడాపోటీలను నిర్వహించినట్లు సీనియర్ పర్సనల్ మేనేజర్ సాయిస్వరూప్ తెలిపారు.ఈ పోటీల్లో కార్మికుల కుటుంబ సభ్యులుపాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఇందులో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు బహుమతులు అందించన్నుట్లు తెలిపారు.

## సింగరేణి బచావో కేసులో నాయకులకు ఊరట



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణి బచావో నినాదంతో 2016లో 21 ఇంక్లైన్‌గని మూతపడకుండా 30రోజుల దీక్షలు, ధర్నాలు, నిరసనలు, ఒక్క రోజు బంద్ నేపథ్యంలో నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పును వెలవడించడంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆందోళనలో పాల్గొన్న తరుణంలోనే 21 ఇంక్లైన్‌గని మూడు సంవత్సరాలు కొనసాగించడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య, మాజీ తెదేపా పార్టీ రాష్ట్ర నాయకులు హరిసింగ్, మాజీ తెదేపా నాయకులు యాకయ్య, తెదేపా జిల్లా నాయకులు క్లింట్‌రోడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్‌గౌడ్, మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంటి, మాజీ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్, ప్రశాంత్, తెదేపా నాయకులు కొండూరి రాజీవ్, ఎస్కే పాషా, మైపా బాలరాజు, ఎండీ ఖాసీం, మహబూద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పు శ్రీనివాస్, ధన్‌రాజ్, ఐఎన్‌టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహమ్మద్, అయ్యప్ప, ఖదీర్‌లు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త: ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు. మంగళవారం వైద్యశాలలోని వివిధ వార్డులను, ఎక్స్‌రే, స్కానింగ్ రూమ్‌లను పరిశీలించారు. అనంతరం వైద్యశాలలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి వైద్యులతో మాట్లాడారు. వైద్యశాలలో ప్రజలకు అందుతున్న వైద్యం తీరును అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యం అందించాలని సూచించారు. వైద్యశాలకు వచ్చే రోగులకు ప్రభుత్వ వైద్యంపై భరోసా కల్పించేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యశాల సూపరిండెంట్ అజ్మీర వెంకన్న, ఆర్ఎంవో వైద్యులు హహర్షవర్ధన్, బన్ని, బావుసింగ్, సింధు, అమృత్, హర్ష, అజ్మత్, ప్రదీప్తి వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## -వందపడకల వైద్యశాలకై స్థల పరిశీలన

ఇల్లెందులో వందపడకల వైద్యశాల నిర్మాణానికై స్థానిక ఆర్అండ్ఆర్ కాలనీలో గల ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య



మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, తహసిల్దార్ రవికుమార్, ఆర్ఐ పద్మసర్వేయర్‌లతో స్థలాలను పరిశీలించారు. త్వరలోనే ఇల్లెందులో వందపడకల వైద్యశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అందులో బాగంగానే వైద్యశాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియోల్, మడుగు సాంబమూర్తి, సదానందం, పెద్దినేని హరినాథ్‌బాబు, బక్కతట్ల వెంకన్న, పండు, జామ్మున్, రాకేశ్; రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుండి పగిడిద్ద మహారాజు జాతర

గుండాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : మండలంలో నేటి నుండి మూడు రోజులపాటు పగిడిద్ద మహారాజు జాతర అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది. ప్రతీ యేడాది వేపలగడ్డ గ్రామానికి చెందిన అరెం వంశీయులు మేడారం సమ్మక్క భర్త అయిన పగిడిద్ద మహారాజు జాతరను తొట్టివాగు సమీపంలో గద్దెలవద్ద తమ స్వంత ఖర్చులతో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వడ్డెలు, తళపతులు, పూజార్లు ఘణంగా నిర్వహించనున్నారు. ఈ నెల 6 నుండి 9 వరకు జాతరను నిర్వహించ నున్నారు. 6 న పగిడిద్దరాజును గుట్ట నుండి తీసుకొచ్చుట, పగిడిద్దరాజు- సమ్మక్కలను ఎదురుకొల్పుతారు. 7న వన దేవత గుడికివచ్చుట, జోగుకువెళ్ళుట, దేవతల గంగాస్నానం, గుడి మెకుగుట, దేవతలకు హారం ఇచ్చుట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 8న భక్తులు తమ మొక్కులు చెల్లించుకొనుట, 9న దేవతలు వన ప్రవేశం జరుగుటతో జాతర ముగుస్తుంది. జాతరను పునస్కరించుకొని ఈ నెల 5 నుండి 7 వరకు వాలీబాల్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి తెలిపింది ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ గ్రామపంచాయితీలకు చెందిన క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కమిటి తెలిపింది.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: నాలుగవ తరగతి ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాలుగవ తరగతి ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మాట్లాడుతూ ఫిబ్రవరి మాసం వేతనం మార్చి 1వ తేదీన ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ మేరకు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఆదేశాల మేరకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి.ముస్తఫా, ఉపాధ్యక్షుడు నయీమ్, కార్యదర్శి గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు, విద్యుత్తు సౌకర్యం కల్పించండి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సీహెచ్‌పీ బస్తీ గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్, దేవులపల్లి యాకయ్య నగర్, సున్నం రాజయ్య నగర్‌లో నిరుపేదలకు తాగునీరు, విద్యుత్తు అవస్థలు పడుతున్నారని సీపీఎం మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ నభి అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 2019 నుంచి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలు మౌళిక వసతులైన తాగునీరు, విద్యుత్తు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు పేదవారిపై కక్షపూరితంగా వ్యవహరించారని ఫలితంగా నేటికి పేదలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వమైనా నిరుపేదల కష్టాలను కడతేర్చాలని జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే స్పందించాలని కోరారు. గెడిసెల్లో నివసిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, ఎంపీడీవోకు సమ్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపిడిఓ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల ఈరస్వామి, వీరభద్రం, వెంకన్న, రాజు, ఆనంద్, ధరావత్ రాందాస్ ,నర్సయ్య, కోటమ్మ, సుజాత, నీలారాణి, సంతోష్, కౌసల్య, రజియా బేగం, హాబీబున్నీసా, పద్మ, రేష్మ, మంగ, రమాదేవి, రవళి, కమల, అబ్దుల్ బీ పాల్గొన్నారు.

# పశువైద్యుడు లేక రైతుల విలవిల

దమ్మపేట రూరల్,మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని పశువైద్యశాలలో పశు వైద్యులు లేక రైతులు, గొర్రెల కాపరులు పలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. పాడి పశువులకు అకాల వ్యాధులు సంభవించినప్పుడు తగు సూచనలు,సలహాలు అందించే పశువైధ్యులు లేకపోవడంతో రైతులు గొల్లుమంటున్నారు. గత మూడు నెలల క్రితం వరకు ఇక్కడ ఇన్ చార్జి వైధ్యులుగా పనిచేసిన మన్యం రమేష్‌బాబు డిప్యుటేషన్‌పై ఖమ్మం బదిలీ అవ్వగా వారి స్థానంలో భర్తీ చేసేందుకు ప్రస్తుతం ఎవరూ సుముకత చూపకపోవడంతో రైతులు అవేధన చెందుతున్నారు. మొత్తం మండలంలో 14 పశువైద్య ఉపకేంద్రాలు ఉండగా కేవలం 10ఉపకేంద్రాలలో మాత్రమే ఒక్కొక్కరు సిబ్బంది ఉన్నారు. మందలపల్లి,జగ్గారం, మల్కారం, మొద్దులగూడెం పశువైద్య ఉపకేంద్రాలలో అసలు సిబ్బంది లేక అక్కడి రైతులు అనేక ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారు. దమ్మపేట ,పట్వారిగూడెం ప్రధాన కేంద్రాలకు అశ్వారావుపేట పశువైధ్యులు ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు. ఐనా కూడా వీరి సేవలు సమయానుకూలంగా లేకపోవడంతె కొంతమంది రైతులు తమపాడి పశువులను వివిధ రోగాల భారీనుండి కాపాడుకోలేక పోతున్నామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు దమ్మపేట లో స్థానికంగా ఉండి పలువురు రైతులకు అన్ని సమయాలలో పశువైధ్యసేవలు




మన్యం రమేష్‌బాబు అందించిన సంగతిని రైతులు చర్చించుకోవడం విషేశంగా చెప్పవచ్చు.అంతేగాక వివిద ప్రభుత్వ పధకాలకు చెందిన గెజిటెడ్ సంతకం కోసం విద్యార్ధులు, కళ్యాణలక్ష్మీ లబ్దిదారులు, ఫెన్షన్‌ల వృద్దులు తదితర గెజిట్ సంతకం అవసరమైన పలువురు అనేక అవస్థలు పడుతున్నట్లు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా పశువైధ్యశాలకు శాశ్వత గెజిటెడ్ అధికారి రావాలని ,మండల కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ కొలువు సాధించిన మండల వాసి

### నియామకపత్రం అందుకున్న రావి గోవర్ధన్

దమ్మపేట, మార్చి 5 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఉద్యోగ నియామకాల్లో మండలానికి చెందిన యువకుడు మూడు ప్రభుత్వ కొలువు సాధించారు. మండల పరిధిలోని గణేష్‌పాడుకు చెందిన రావి గోవర్ధన్ ఎంఎస్‌సి చదువుకున్నారు. హైదరాబాద్‌లో ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో గోవర్ధన్ గురుకులంలో జూనియర్ లెక్చరర్, గురుకులంలో టిజిటి మాధమెటిక్స్ టీచర్, గురుకుంలంలో టిజిటి ఫిజికల్ సైన్స్ టీచర్ పోస్టులు సాధించారు. కాగా హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో నియామక పత్రాలు అందజేయగా ఆయన స్వీకరించారు. త్వరలో పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

## రాధాకృష్ణ మృతి తీరని లోటు



కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం టేకులతండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ వార్డు మెంబర్ సపావట్ జ్యోతి భర్త లకావత్ రాధాకృష్ణమూర్తి ప్రభుత్వ ఉద్యోగి (ఖమ్మం రిజిస్టర్ ఆఫీస్‌లో స్టాంప్ వెండర్) అనారోగ్యం వలన మృతి చెందడంతో వారి మృతదేహాన్ని సందర్శించి మండల కాంగ్రెస్ కమిటీ మృతదేహాంపై మంగళవారం పూలమాల వేసి ఘనంగా శ్రద్దాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, మాజీ సర్పంచ్ సపావట్ శంకర్, లకావత్ సునీత,భూక్యా మంగీలాల్, బావుసింగ్, అంబడిపూడి సత్యం, రెడీయా, మాన్సి ంగ్,ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో మతతత్వ శక్తుల ఓటమి దిశగా బీఎస్పీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదిరిన సందర్భంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.వీ.రమణ మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని అనుసరించి బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో పనిచేయాలని తెలియజేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచి భారతదేశం రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని చేస్తున్న కుట్రలను ప్రజలకు తెలియజేసి బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఓటమితోనే భారతదేశంలో మత మైనార్టీలపై జరుగుతున్న మతతత్వ దాడులు నిర్మూలించబడి లౌకికవాదం పరిడవిల్లుతుందని, మత స్వేచ్ఛ లభిస్తుందని తెలియజేశారు.

## డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌ను కలిసిన బోడ రాజేష్



కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌ను కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన బంజారా శక్తి మూమెంట్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోడ రాజేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.గార్ల నోడల్ అధికారిగా నియమితులైన నేపథ్యంలో డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బర్లగూడెం గ్రామానికి చెందిన ధరావత్ రాందాసు నాయక్, ధరావత్ వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ మెన్‌లకు ఘనంగా సన్మానం

కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త :

అంతర్జాతీయ లైన్‌మెన్‌ల దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం కొత్తలింగాల విద్యుత్ శాఖ సెక్షన్‌లోని జేఎల్‌ఎం, లైన్‌మెన్, లైన్



ఇన్సిపెక్టర్, ఎస్‌ఎల్‌ఐ, హనుమాన్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్స్‌ని కొత్తలింగాల ఏడీఈ వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాస్‌లు మంగళవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.వారి సేవలను ప్రశంసించారు.కొత్తలింగాల పరిధిలోని ఓ అండ్ ఎం కార్మికులను అంతర్జాతీయ లైన్‌మెన్ దివాస్ సందర్భంగా సీఎండి ఎన్పీడీసీఎల్ సూచన మేరకు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఓఅండ్‌ఎం కార్మికలు సంస్థ పురోగతికి, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారి త్యాగం మరువలేనిదని అన్నారు.ఓఅండ్‌ఎం కార్మికుల వలన ఎన్పీడీసీఎల్ కంపెనీ అన్నీ విషయాలలో చాలా చక్కగా ముందుకు సాగటం ద్వారా సీఎండి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ సంస్థ కొరకు కష్టపడి పనిచేసి ఎంపీటీసీ కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని కోరుతూ ప్రతి ఒక్క ఓఅండ్‌ఎం సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానం పొందిన వారిలో లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్,జెఎల్‌ఎం బి.నాగేశ్వరావు, లైన్ ఇన్స్‌పెక్టర్ శంకర్ తదితరులు ఉన్నారు.

## గురుకుల విద్యార్ధుల్లో సీట్ల భర్తీ కొరకు విద్యార్ధుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

2024 -2025 విద్యా సంవత్సరంనకు గాను ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గల గిరిజన గురుకుల విద్యాలయాలలలో 6,7,8, 9వ తేదీలలో బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయుట కొరకు ఎస్‌వోసీ ఖమ్మం నందు 8వ తరగతిలో కూడా ప్రవేశం పొందుట కొరకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి ప్రవేశం కొరకు మార్చి 4వ తేదీ 2024 నుండి మార్చి 23, 2024 లోపు అంతర్జాలంలోని హెచ్‌టీటీపీ://టీజీటీడబ్ల్యూగురుకులం.తెలంగాణ.జీవోవి.ఇన్/ వెబ్‌సైట్‌లను సందర్శించి రూ.100లు రుసుం చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని, పరీక్ష తేదీ 21.04.2024 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని ఆయన తెలిపారు. అలాగే ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుమికి వెంకటేశ్వరరాజు ప్రాంతీయ సమన్వయాధికారి కోరారు.




## రక్తదానం చేసిన శాస్త్రవేత్త విజయ్



దమ్మపేట రూరల్,మార్చి 5 ప్రభాతవార్త :

స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ తన నియోజకవర్గ ప్రజలు ఆపదలో ఎక్కడ ఉన్నా ,అక్కడికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకుంటూ, అవసరమైన వారికి పలు సేవలు అందిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. వీరికి తోడుగా హైదరాబాద్‌లో తన చిన్ననాటి మిత్రుడు మండలంలోని నాగుపల్లి గ్రామానికి చెందిన పెంకి విజయ్‌బాబు శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తూ అపదలో ఉన్న నిరుపేదలకు సహాయం అందిస్తున్నట్లు ఎంఎల్‌ఏ జారె తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని కుడుముల పాడుకు చెందిన పూనెం మీనాక్షి అనే ఓ నిరుపేద బాలిక దాదాపుగా 15 రోజుల క్రితం ప్రమాదవశాత్తు 75 శాతం పూర్తి శరీరం అగ్నిప్రమాదంలో కాలిపోయింది. వారిని వెంటనే ఆరోజు హైదరాబాద్‌లోని గాంధీ వైధ్యశాలకు తరలించారు. కాగా వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైధ్యులను ఆరా తీయగా రక్తం శాతం తగ్గిందని, మెరుగైన వైధ్యానికి సహకరించలేక పోతున్నారని తెలుసుకొని తన మిత్రుడైన పెంకి విజయ్‌బాబుకు సమాచారం అందించగా వెంటనే తానే రక్తదానం చేసినట్లు తెలిపారు. బాదితులు తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు తెలిపినారు. అన్ని సమయాలలో ఎంఎల్‌ఏ అందుబాటులో ఉండరుగనుక బాదితులకు అసరాగా తాను ఉంటానని శాస్త్రవేత్త విజయ్ బాధితులకు భరోసా కల్పించారు.

## టెన్త్ విద్యార్ధులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, మార్చి 5 ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఎ లైవ్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్‌ఐ ఎస్ శ్రీను పాల్గొని విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎస్‌ఐ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మంచి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనగా అప్పుడు ఈ పరిస్థితులు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేయడం పట్ల ఫౌండేషన్ సభ్యులకు ఎస్‌ఐ అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం హరిత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సమాజ సేవ అలవర్చుకోవాలని అన్నారు. అలాగే ప్రతీ ఒక్కరూ మంచిగా చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు అశోక్‌బాబు, హరీష్, శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నరికి వంట చెరకుగా వినియోగం

## దుర్గంధం వెదజల్లుతున్న టాయిలెట్స్... పర్యవేక్షణ లోపం

*కారేపల్లి,మార్చి 5, ప్రభాతవార్త :*

విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే క్రమంలో పాఠశాల పరిసరాల్లో కొన్ని సంవత్సరాల క్రితం చెట్లను నాటి ఆ చెట్లు



వటవృక్షాలై నీడనిస్తున్న క్రమంలో పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, వృక్షో రక్షితి రక్షతహ... అని ప్రభుత్వం పచ్చదనం, పరిశుభ్రత కోసం రూ. కోట్లు వ్యయం చేస్తున్న విషయం విధితమే. అడవులను పెంచి పోషించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, భావితరాలకు సైతం అందరికి పరిశుభ్రమైన, స్వచ్ఛమైన గాలిని అందించాలనే లక్ష్యంతో హరితహారం మొక్కలు నాటుతుంటే, ఆశ్రమ పాఠశాలలో మాత్రం ఏళ్ళ తరబడి తాతలు నాటిన మహా వృక్షాలను పాటవాల ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్ సంయుక్తంగా నరికించి, సదరు చెట్టుకొమ్మల దుంగలను వంట చెరుకుగా వినియోగిస్తున్నారు. వివరాలలోకి వెళితే... కారేపల్లి మండలం మారుమూల ప్రాంతమైన రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో గత కొంతకాలంగా పాఠశాల ఆవరణలోని మహావృక్షాలను నరికించి, ఆదివారం సెలవు ధినం కావడంతో విద్యార్థులచే ఆ చెట్టు కొమ్మలను వంట గది వద్దకు మెపించి, ఆ దుంగలను వంట చెరుకుగా వినియోగిస్తున్నారని





పాఠశాల విద్యార్థులే చెప్పడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వంటకు చెరకు వినియోగించకుండా గ్యాస్ వినియోగించాలని నిబంధన ఉన్నా, ఆ నిబంధనను తుంగలో తొక్కి, వంటకు చెరకు వినియోగిస్తుండడంతో పక్కనే ఉన్న గదిలో పొగకు విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మండల కేంద్రానికి పాఠశాల దూరంగా ఉండడం, అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో అక్కడ ఏం జరుగుతుందో బయట ప్రపంచానికి తెలిసి అవకాశం లేదు. ఇది ఇలా ఉండగా ఆశ్రమ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు బోర్ నీటిని ఆశ్రయిస్తున్నారు. తోటి ఉపాధ్యాయుల తీర్మానం లేకుండా, అధికారుల అనుమతి తీసుకోకుండా విద్యార్థులకు ఆహ్లాదకరమైన నీడనిచ్చే ఆవరణలో ఉన్న ఏళ్ళ నాటి చెట్లను నరకడం ఎంతవరకు సబబని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలను సందర్శించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఆశ్రమ పాఠశాలలో శుచి, శుభ్రత పూర్తిగా లోపించాయి. టాయిలెట్స్ అస్తవ్యస్తంగా, అపరిశుభ్రంగా ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. టాయిలెట్స్ పక్కనే భోజనశాల ఉండడం, విద్యార్దులు బస చేసి గదులు సైతం శుభ్రత లోపించడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఎంతో ఉంది. అధికారుల పర్యవేక్షణ లోపమే అన్ని సమస్యలకు మూల కారణంగా ఈ పాఠశాల దర్శనమిస్తోంది. విద్యార్థులు పడుకునే బల్లాలు సైతం సరిగా లేకపోవడంతో డ్రైవింగ్ బల్లాలపై పడుకునే దుస్థితి ఏర్పడింది. వీటిపై ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరే ప్రయత్నం



చేయగా, ఫోన్ లిపస్ట చేయలేదు. మంగళవారం హెడ్ మాస్టర్ సెలవు పెట్టినా ఇన్‌చార్జి బాధ్యులను నియమించకపోవడం అంటే వీరి నిర్లక్ష్యం ఏ పాటితో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయమై వార్డెన్‌ను సైతం వివరణ కోరడానికి ప్రయత్నించగా, ఆయన సైతం ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం. ఏది ఏమైనా ప్రభుత్వం రూ. కోట్లు వెచ్చించి, పేద విద్యార్థులకు ఉన్నతమైన, నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో పాఠశాలల భవనాలు నిర్మించి, సౌకర్యాలు కల్పిస్తున్నా, ఇలాంటి వారి అలాంటి పనుల వల్ల ఆ ప్రభుత్వ లక్ష్యాలను తూట్లు పడి, నీరుగారుతున్నాయనే చెప్పొచ్చు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు అన్ని రకాలుగా విచారణలు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామాను అధిక మెజార్టీతో గెలిపించాలి...

*కారేపల్లి, మార్చి 5, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అధిక మెజార్టీతో కార్యకర్తలు గెలిపించాలని సింగరేణి మండల ఎంపీపీ మాలోతు శకుంతల, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమా శంకర్‌లు మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో వారు విలేఖరులతో మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావును బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల మండల బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి హర్షం వ్యక్తంచేశారు. మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాలంటే



నామాను అధిక మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ వాదాన్ని పార్లమెంట్‌లో వినిపించేందుకు బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులను విజయ ప్రధాన నడిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ అధినేత సారథ్యంలోనే అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించాలన్నారు. 24గంటల విద్యుత్‌తో పాటు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రైతుబంధు, రైతు భీమా పథకాలను ప్రవేశపెట్టి వాటి ఫలాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు నామాకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వివిధ అభివృద్ధి పనులకు రూ. 40లక్షలు ఎంపీ ల్యాడ్ నిధులు సింగరేణి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు గాను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు తన ఎంపీ ల్యాడ్ నిధుల నుండి రూ. 40లక్షలు కేటాయించారని ఎంపీపీ తెలిపారు. ఈ అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ, బత్తులు శ్రీనివాసరావు, మాలోతు కిషోర్, ఎండి హనీఫ్, మర్సకట్ల రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే జీవితం అంకితం: నంబూరు

*వైరా,మార్చి05,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన విడిజి2 నంబూరు మధుసూదన్‌రావు పుట్టినరోజు వేడుకలు స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. నంబూరు మధు మాట్లాడుతూ సేవా మార్గంలోని తృప్తి ఉందని, ప్రజాసేవకే నా జీవితం అంకితం అని అన్నారు. సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గవర్నర్ సిహెచ్‌వి.శివప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా లయన్ నంబూరు మధు చేసే సేవలు మరువలేనివని వైరా క్లబ్‌కు, జిల్లాకు అన్నిరకాలుగా హార్దికంగా సహకారం అందిస్తున్న మధును అభినందించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గత 8 నెలలుగా లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో విభిన్నమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నంబూరు మధు ఎంతో కష్టపడి నేడు ఉన్నతస్థానంలో ఉన్నారని, భవిష్యత్తులో కూడా వారికి మంచి జరగాలని ఆయన అన్నారు. జిల్లాకు మరిన్ని సేవలుఅందించాలని అన్నారు. అనంతరం నంబూరు మధు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బిటెక్ విద్యార్థిని బాణాల ఉమాదుర్గకు విలువ చేసే లాప్టాప్‌ను, నిరుపేద మహిళ గజ్జల సావిత్రికి కుట్టుమిషన్‌ను క్యాన్సర్‌తో



బాధపడుతున్న పేషెంట్‌కు పంపిణీ చేశారు. చిరు వ్యాపారం చేసుకుంటున్న మహిళకు లయన్స్ గొడుగును అందించారు. కేక్ కటింగ్ చేసి లయన్స్‌క్లబ్ సభ్యులందరూ దంపతులను ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు చింతనిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, నూకల



శ్రీనివాసరావు, నంబూరు శ్రీనివాసరావు, రీజియన్ శ్రీ మహిళకోఆర్డినేటర్ మాదినేని సునీత, రీజియన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, ఏపూరిరాజారావు, నాళ్ళ నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, మిట్టపల్లి రమణ, జి.రామకృష్ణ, శీలం పిచ్చిరెడ్డి, మిట్టపల్లినాగి, కట్లసురేష్, పితాని సత్యనారాయణ, తాడికొండ రాము, పులి కృష్ణార్జున్‌రావు, కొల్లారాంబాబు, మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల మణి, గద్దె నీరజ, నంబూరు విజయరాణి, సీత, కన్యదారి హనుమాయమ్మ, కాటేపల్లి రామకృష్ణ, దావులూరి నాగేశ్వరరావు, వనమాచిన్ని, ఐలూరి మోహన్‌రెడ్డి బండారుపల్లి రవి, రాయపూడి వెంకటేష్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్‌హెచ్‌ఆర్‌సి అధ్యక్షులు ఎస్ఐకు సన్మానం

*కారేపల్లి, మార్చి 5, ప్రభాతవార్త :*



సింగరేణి మండలానికి నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజారాంను మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ షఫీప్ పాషా మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్ఐకి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రంమలో రాయల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



*కారేపల్లి,మార్చి 5, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని భాగ్యనగర్‌తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోత్ రాందాస్ నాయక్ మనవరాలు చిన్నారి దీక్షిత అన్న ప్రసన్న వేడుకలలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అన్న ప్రసన్న వేడుకకు విచ్చేసిన ఎమ్మెల్యే నాయకులకు చిన్నారి తల్లిదండ్రులైన సంతోష్, మేఘన దంపతులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్ నాయక్, సంత దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ (టోనీ), నాయకులు గుగులోత్ భీముడు నాయక్, గౌస్ పాషా, రాంచందర్, బాబు, గాంధీ, రాంబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయండి: కమీషనర్ వేణు

***వైరా, మార్చి05,ప్రభాతవార్త:*** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో బోడేపూడి కాలనీ ప్రాంతంలో ఇళ్ళ మధ్య నిర్మిస్తున్న సెల్‌టవర్ నిర్మాణాన్ని దూరంగా కట్టుకోవాలని మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు అన్నారు. మంగళవారం మున్సిపాల్ కార్యాలయంలో సెల్‌టవర్ నిర్మాణం ఆపాలని వార్డులోని ప్రజలు మున్సిపాల్ కమీషనర్‌ను కలిసి సమస్యను వివరించగా స్పందించిన కమీషనర్ వేణు సంబంధిత సెల్‌టవర్ నిర్మాణం కాంట్రాక్టర్‌తో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది కలిగేవిధంగా సెల్‌టవర్ నిర్మించవద్దని, ఆ ప్రాంత ప్రజలు పలుసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని,ప్రజలు ఇష్టానికి వ్యతిరేకంగా అక్కడ నిర్మాణాలుచేపట్టవద్దని తెలిపారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ ఆ ప్రాంతంలో నిర్మాణపనులు ఆపేస్తానని కమీషనర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురుప్రజలుపాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో మంచినీటి కష్టాలు

**ఇంటింటికి కుళాయి కష్టాలు...**

**పల్లెల్లో తీరని తాగునీటి ఇబ్బందులు...**

*కల్లూరు, మార్చి 05, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రఘునాథగూడెం, మర్లపాడు, వెన్నవల్లి, దారుకా బంజర్, ఓబుల రావు బంజర్, తూర్పు లోకవరం, పడమర లోకవరం తదితర గ్రామాల్లో మంచి నీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయి. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి కుళాయి స్వచ్ఛమైన నీరు ఆరోగ్యానికి అందించేందుకు కోట్లాది రూపాయలతో ప్రతి మహిళకు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని అందించే లక్ష్యంగా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గ్రామాలలో మంచినీటి పథకాలను నిర్మించారు. దీనికి అనుకూలంగా అనుబంధంగా పూర్తి స్థాయిలో నీరందనందున గ్రామీణ మహిళ, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సాంకేతికమైన కారణాలతో పది సంవత్సరాల క్రితం నిర్మించిన మంచినీటి పథకాలకు నీరు అందనందున నీటి కోసం నానా కష్టాలు పడాల్సి వస్తుంది. దీంతో అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియపరచినా ఉపయోగం లేక స్పందన లేనందున సమీపంలోని బావులకు



మోటార్లు ఏర్పాటు చేసుకుని నీటిని వాడుకుంటున్నారు. మండల పరిధిలోని ఓబులరావ బంజర్, మర్లపాడు తదితర గ్రామాలలో నేలబావులను ఆధారంగా చేసుకుని నిత్యం అవసరాలకు వాడుకునేందుకు విద్యుత్ మోటార్ల ద్వారా నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకులు అలంకారప్రాయంగా ఉన్నవి. మంచినీటికి ఎన్నాళ్ళు ఎన్నేళ్ళు ఈ ఇబ్బందులు అంటూ గ్రామీణ పేద ప్రజలు చర్చించుకుంటున్నారు. తల్లాడ మండలం గూడూరు వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రం నుంచి కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు మండలాల ప్రజలకు భగీరథ నీరు సరఫరా అవుతున్నవి. అయితే ఈ నీరు సరఫరా



సమయంలో నీటి ఒత్తిడి సరఫరాలో నాసిరకం పైపుల వలన తరచూ లీకులు పగిలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మత్తులకు రెండు లేక మూడు రోజులు పడుతున్నందువలన కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు మండలాల ప్రజలకు ఇక్కడ నుంచే వెళుతున్నందున తరచు అంతరాయం కలుగుతుంది. దీంతో నాలుగు మండలాల ప్రజలు నెలకు రెండు మూడు సార్లు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నూతన ప్రభుత్వం ఆలోచించి పర్యవేక్షించి, చర్చించి తరచూ ఇబ్బందులను పరిశీలించి మంచినీటి కష్టాలను తీర్చాలని కల్లూరు మండల ప్రజలు ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

# సత్తుపల్లి మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ రూ.38.27 కోట్లు ఆమోదం

*సత్తుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపాలిటీ 2024–2025 వసంవత్సరం వార్షిక బడ్జెట్ రూ. 38 కోట్ల 27 లక్షలను మున్సిపల్ కౌన్సిల్, రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే డా.రాఘమయి ఆధ్వర్యంలో కౌన్సిల్ పాలక వర్గం బడ్జెట్‌ను ఆమోదించింది. ముందుగా ఎమ్మెల్యే డా. రాఘమయిని ఎక్స్ అఫిషియల్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గౌరవ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ (ఐఏఎస్ ) అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశం మంగళవారం



నిర్వహించారు. మున్సిపాలిటీలో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయం రూ. 38 కోట్ల, 27 లక్షలు కాగా, ఖర్చులు రూ. 38 కోట్ల, 14 లక్షల 19 వేలు కాగా, మిగులు బడ్జెట్ రూ. 12 లక్షల 84 వేలుగా కమిషనర్ రవి బాబు నివేదికలో వివరించారు. మున్సిపాలిటీలోని ఆధాయాల కన్నా ఖర్చులు ఎక్కువగా చూయిస్తున్నారని, నిధులు పొదుపుగా ఉపయోగించుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేయాలని రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి, షేక్.చాంద్ పాషా,ఎ.విజయ నిర్మల ం కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నీలాద్రీశ్వర దేవాలయానికి రూ. 1 లక్షా 1116 వితరణ

*సత్తుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ నీలాద్రీశ్వర స్వామివారి దేవస్థానంలో నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దంపతుల చేతుల మీదుగా రూ. 1 లక్షా 1116 విరాలం ఇవ్వడం జరిగింది. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్‌ను శ్రీ నీలాద్రీశ్వర స్వామి దేవస్థానం



ట్రస్టు బోర్డుమెంబర్‌గా ఎమ్మెల్యే డా. రాఘమయి దయనాంద్ నియమించడం జరిగింది. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఆలయ కమిటీ మెంబర్‌గా నియామకమైన గంగిశెట్టి గంగాధర్



జగదీష్ కుమార్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, గుండు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఆర్యవైశ్య సంఘ మరియు వాసవి క్లబ్ ప్రముఖులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

*సత్తుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:*

గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ సన్ గ్లేర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదు వారు విద్యార్థినీ,విద్యార్థులకుక్యాంపస్ ఇంట ర్వ్యూ లు నిర్వహించారు. డేటాబ్యాక్, అండ్ ప్రాసెస్, ఎలక్ట్రానిక్స్, మ్యానుఫ్యాక్చరింగ్, నెట్ వర్క్స్, ఇంజనీర్ (సైట్ వర్క్)ఉద్యోగాలకు బీటెక్ సీఎస్ఈ, సిఎస్ఎం, ఇసీఈ, ట్రిపుల్ ఇఇఇ , మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో చివరి సం వ త్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థు లు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 85 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ట్రైనింగ్ అం డ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ డివిఎన్. కృష్ణా ఒడ్డి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో గ్రూప్ డిస్కర్షన్స్, టెక్నికల్ రౌండ్ ,హెచ్ఆర్ ఇంట ర్వ్యూల ద్వారా విద్యార్థులను ఎంపిక చేసుకు న్నట్లు హెచ్ఆర్ మేనేజర్ సతీష్ కుమార్ తెలి పారు.పైన తెలిపిన డేటాబ్యాక్, అండ్ ప్రాసెస్, ఎలక్ట్రానిక్స్, మ్యానుఫ్యాక్చరింగ్, నెట్ వర్క్స్, ఇంజనీర్ (సైట్ వర్క్) లపై హైదరాబాదులో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో 40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం



తెలిపింది. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి వార్షిక ఆదాయం రూ. 2 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు ఉంటుందని హెచ్ఆర్. తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డా. బండి పార్థ సారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదలు వర్చువల్‌గా అభినందనలు తెలియజేశారు. కళాశాలసెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ పూటు కూరి శేషారత్నం,ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల విభాగాధి పతులు, ఫ్యాకల్టీ అభినందనలు తెలియజేశారు.




## ఉచిత చేతి పంపు ఏర్పాటు



*కల్లూరు, మార్చి 05, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీ నందు మాజీ వార్డు సభ్యులు ఇనపనూరి జమలయ్య కృషితో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ కార్యదర్శి రెవ. పి. యెనోష్‌కుమార్ ఆధ్వర్యంలో వెల్ఫ్ ఫర్ లైఫ్ అధ్యక్షులు మైఖేల్ వైజర్ సహకారంతో ఉచిత చేతిపంపు ఏర్పాటు చేయగా వారు సంయుక్తగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొల్లమండల ప్రసాద్, ఎంఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, కాటేపల్లి రజిని, వల్లభనేని రవి, వల్లపునేని శ్రీను, ఇనపనూరి ముత్తయ్య, కాటమనేని వీరభద్రం, బొక్క వెంకటేశ్వరరావు, పరిగడుపు వెంకటేశ్వర్లు, పరిగడుపు బాబురావు, దొడ్డపునేని రవి, కొమ్మినేని రాము, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన సామాన్యుడు గోసు ప్రసాద్

*పెనుబల్లి, మార్చి 05, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల టీచర్స్ ఫలితాలలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి సరికొత్త అధ్యాయనానికి శ్రీకారం చుట్టాడు పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వాసి గోసు నాగేశ్వరరావు, భూలక్ష్మిల కుమారుడు గోసు ప్రసాద్. సాధారణమైన వ్యవసాయ కుటుంబం నుండి అందుబాటులో సరైన విద్యా అవకాశాలు లేకపోయిన చదువంటే మక్కువతో కాకతీయ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్ర విభాగం నుండి పీజీ విద్యను అభ్యసించి, ఒక వైపు కుటుంబ పోషణ కోసం ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకుంటూనే మరొక వైపు ప్రభుత్వ ఉద్యోగానికై అడుగు వేశాడు. దాదాపు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన పాత కుప్పెనకుంట్ల గ్రామం నుండి తొలిసారిగా ఉపాధ్యాయ వృత్తిలకి అడుగిడిన మొట్టమొదటి వ్యక్తి గోసు ప్రసాద్ సాధించిన ఘనత పట్ల గ్రామస్థులు ప్రశంసల వర్షం కురిపించారు.

## రమణారెడ్డికి మైన్ మేనేజర్‌గా పదోన్నతి

### జేవీఆర్ ఓసీలో రమణారెడ్డికి సన్మానం



*సత్తుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:*

కొత్తగూడెం సింగరేణి ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డి మణుగూరు మైన్ మేనేజర్‌గా పదోన్నతి లభించింది. మంగళవారం ఈ సందర్భంగా రమణారెడ్డిని సత్తుపల్లి జేవీఆర్ ఓసి సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ సీనియర్ ఇన్స్‌పెక్టర్ అజాముద్దీన్ శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అజాముద్దీన్ మాట్లాడుతూ మణుగూరు బదిలీపై వెళ్తున్న మీరు విధి నిర్వహణలో చక్కని నైపుణ్యత ప్రదర్శించి మరిన్ని పదోన్నతులు, అధికారుల మన్ననలు పొందాలని ఆకాక్షించారు. అదే విధంగా కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌కు ఘన స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. రమణారెడ్డిని సన్మానించిన వారిలో జమేధర్, శ్రీనివాసరావు, మల్లేష్, రామదాస్,సీనియర్ సెక్యూరిటీ రవీందర్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ రవీంధర్‌రెడ్డి, జోసెఫ్, కనకయ్య, కుమార్,సురా సురేష్, పెరుగు రాంబాబు, ప్రైవేటు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు కొక్కిరగడ్డ నగేష్,పాలకుర్తి సురేంధర్‌రావు, గుర్రం రామకృష్ణ, తదితర సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యసాయి గోశాల ప్రారంభం





**వైరా,మార్చి05,ప్రభాతవార్త:**

వైరా శాస్త్రానగర్‌లో సత్యసాయి వేద పాఠశాల సమీపంలోని నూతనంగా నిర్మాణం చేపట్టిన సత్యసాయి గోశాలను పుట్టపుర్తి సత్యసాయి సేవాట్రస్ట్ చైర్మన్ ఆర్‌జె. రత్నాకర్,ట్రస్ట్ సభ్యులుప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి వేద పాఠశాలలో సత్యసాయి మందిరంలో ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్ ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం గోశాలను ప్రారంభించి గోవులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను పూజించడం సకల దేవతల స్వరూపం అని అన్నారు.ప్రతిఒక్కరూ భక్తిభావంతో పూజించాలని కోరారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ లక్ష్యమని అన్నారు. గోవును పూజిస్తే 30కోట్ల మంది దేవతలకు పూజించినట్లేనని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన సత్యసాయి భక్తులు ఎన్‌ఆర్‌ఐ గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు రూ. 10లక్షల విరాళంతో గోశాలను నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ధాతలను సన్మానించారు. గోశాల ప్రారంభానికి వచ్చిన చైర్మన్ రత్నాకర్‌కు సత్యసాయి భక్తులు ఘనస్వాగతం పలికారు. సత్యసాయి నేషనల్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, వెంకట్రావు, సత్యసాయి సభ్యులు, వేదమూర్తి, ఎన్‌ఆర్‌ఐ బులుసు సాంబమూర్తి, వంగవీటి భాస్కరరావు, కుతుంబాక సుభాష్, సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షులు సుధాకర్‌రావు, సభ్యులు అచ్యుత్, శేషసత్యకుమార్, ఉపేందర్‌రావు, చింతనిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, మిట్టపల్లి రమణ, నాళ్ళనాగేశ్వరరావు, మాదినేని నాగరాణి, కన్యదారి హనుమాయమ్మ, చింతోజు సీత, పలువురు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు పరిష్కారం కోసం సమగ్ర విధానం రూపొందించాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**కొణిజర్ల,మార్చి05,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యలు సంపూర్ణంగా పరిష్కారంచేయాలని అందుకు రైతు సంఘాల ప్రతినిధులు రైతులతో గ్రామ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో విస్తృత చర్చ జరిపి సమగ్ర విధానం రూపొందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సర్వేనిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిశీలన చేయుటకు బృందాలు ఏర్పాటుచేసిందని, గత ప్రభుత్వం పరిపాలనలో సాగు భూములు పట్టాదారు పాస్ పుస్తకాలు మీ సేవ కేంద్రాల్లో దరఖాసునత చేయుటకు కూడా కొనినన సమస్యలకు అవకాశం ఇవ్వలేదని, సాదాబైనామా దరఖాస్తులు పరిశీలన చేసి పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేయాలని కెసిఆర్ ప్రభుత్వం ధరణి నిబంధనల వలన తరతరాలుగా సాగులో ఉన్న రైతులకు నష్టం వాటిల్లిందనిఅన్నారు. భూ రికార్డుల్లో అనుభవకాలం పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు సంఘాల ప్రతినిధులు, రైతులతో గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో విస్తృతం సంప్రదింపులు జరిపి ధరణి సమస్యలు పరిష్కారం కోసం సమగ్ర విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యనరకమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, మండల నాయకులు దొడ్డపనేని కృష్ణార్జునరావు, మిద్దు రామారావు, రాచబంటి రామయ్య, అనుమోలు వెంకటేశ్వరరావు, ఖాసింబేగ్, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# సూరంపల్లిని పరామర్శించిన రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

**కొణిజర్ల,మార్చి05,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కొణిజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రేస్ నాయకుడు సూరంపల్లి రామారావుపై గుర్తులేని వ్యక్తులు కత్తులతో దాడి చేసి గాయపరిచిన సంగతి విధితమే. గాయపడిన సూరంపల్లి ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ నుంచి మెరుగైన వైద్యచికిత్స కోసం హైదరాబాద్ ఏసియన్ హాస్పిటల్‌కి తరలించారు. చికిత్స పొందుతున్న సూరంపల్లిని సీనియర్ కాంగ్రేస్‌జాతీయ నాయకురాలు రాజ్యసభ



సభ్యురాలు రేణుకాచౌదరి పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం సూరంపల్లి ఆరోగ్యపరిస్థితిపై హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యచికిత్స అందించాలని కోరారు. ఈ సందర్భంగా రేణుకాచౌదరి మాట్లాడుతూ కాంగ్రేస్ నాయకుడిపై దాడి జరగడం అత్యంత బాధాకరమని, నిందితులు ఎంతటివారైనా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని తెలిపారు.

# నేడు ఎమ్మెల్యేచే సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు

**తల్లాడ, మార్చి 05, ప్రభాతవార్త**



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌చే మండల పరిధిలోని రామచంద్రాపురం, మంగాపురం, పినపాక, తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణాలను ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మహిళల హక్కులను హరిస్తున్న మోడి ప్రభుత్వం

**గరిడేపల్లి,మార్చి 5 ప్రభాతవార్త**

మహిళల హక్కులను మోడి ప్రభుత్వం కాలరాస్తుందని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్ ,వల్లపుదాసు సంతోష్‌విమర్శించారు. మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మోడి పాలనలో మహిళల నిర్ణయాధికారాలను కాలరాస్తు పితృస్వామ్య భావాజాలాన్ని బలోపేతం చేస్తు మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. అంతర్జాతీయ మహిళా శ్రామిక హక్కుల పోరాట దినం పురస్కరించుకున ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 77సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో సంపూర్ణమైన రాజకీయ,ఆర్థిక స్వయం నిర్ణయాధికారాన్ని మోడి పాలనలో సాధించలేకపోయారని తెలిపారు.




# కమనీయం రమణీయం రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# రైతాంగానికి వెంటనే రుణమాఫి చేయాలి

**ఆత్మకూర్(ఎస్),5మార్చి,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణ మాఫి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దండ వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రుణమాఫి కాకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఎన్నికల హామి ప్రకారం2లక్షల లోపు రుణాలు అన్నింటినీ మాఫి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు కేవలం 3ఎకరాలకు మాత్రమే ఇచ్చారని, మిగిలిన రైతులకు రైతు బంధు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటి సభ్యులు మాణిక్యం,దేవరకొండ భిక్షం,మురపాక సైదులు, ఏరగాని సైదులు,కానుగు దుర్గయ్య, ఐలయ్య,మామిడి లింగయ్య,పిడమర్తి నరసయ్య,కవితలు పాల్గొన్నారు.

# పట్టువదలని విక్రమార్కుడు యనగందుల వెంకటనారాయణ

**నూతనకల్,5మార్చి,ప్రభాతవార్త:**

గత 24 సంవత్సరాలనుండి టీచర్ ఉద్యోగం కోసం పోరాడుతూ ఎన్నో కష్టాలను ఎదుర్కొని వాటిని అధిగమిసూనత తన కుటుంబాన్ని పోషించుకుంటూ ప్రైవేటు ఉద్యోగిగా పని చేసూనత పట్టవదలని విక్రమార్కుడిలా చదివి చివరకు టీజిటీ ఉద్యోగాన్ని తన సొంతం చేసుకున్నారు. యనగందుల వెంకటనారాయణ ఒక వైపు తన భార్యపిలల్ల లు, తల్లిదండ్రులను కుటుంబాన్ని పోషించుకుంటూ,మరో వైపు కష్టపడి చదువుతూ ముందుకు వెళుతున్న తరుణంలో కరోనా రావడంతో పాఠశాలలు నడవకపోవడంతో జీతం లేక కుటుంబాన్ని పోషించుకోవడం కోసం కొట్టు కొట్టు తిరుగుతూ కిరాణా సమానులు,టివిఎస్ ఎక్సెల్ బండిపై అమ్ముతూ,మొక్కవోని శ్రమతో శ్రమిస్తూ నేటి యువతతో పోటీ పడుతూ సుమారు 48 సంవత్సరాల వయసులో ఉద్యోగాన్ని సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు.చదవాలనే పట్టుదల ఉండాలేగానీ దానికి వయసు, పేదరికం అడ్డు కాదని నిరూపించి చూపించాడు. తాను సాధించిన ఈ విజయానికి కుటుంబ సభ్యులు,బంధువులు, మిత్రులు, చిన్ననాటి స్నేహితులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బౌద్ధస్థూపానికి విశ్వవ్యాప్త ప్రాచుర్యం కల్పించాలి

-పర్యాటకంగా అభివృద్ధి పర్చాలి
-అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు
-విద్య,వైద్యంకు అధిక ప్రాధాన్యం
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్త: బౌద్ధస్థూపానికి విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించాలని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ప్రజలు కోరిన విధంగా సాధించుకున్న ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందే విధంగా కృషి చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలో విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత నేలకొండపల్లి గ్రామ సమీపంలోని దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దదైన బౌద్ధస్థూపంను ఆయన సందర్శించారు. బౌద్ధస్థూపం విశిష్టత, ప్రాధాన్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బౌద్ధస్థూపం ప్రాంగణంలో ఎక్కడ ఏవిధమైన పనులు చేయాలో అధికారులు కార్యాచరణను రూపొందించాలని ఆయన చెప్పారు. బౌద్ధస్థూపం మార్గం చూపిస్తూ మంచి డిజైన్‌తో బోర్డులు అన్ని దిక్కులలో ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. దాదాపు రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఆ తర్వాత ముజ్జుగూడెం గ్రామంలో రూ.16లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పశువైద్యశాల భవనం నిర్మాణం పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. అలాగే, నేలకొండపల్లిలో రూ.53.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయం భవనంకు శంకుస్థాపన చేసారు. తిరుమలాపురం గ్రామంలో దాదావు రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంకు ఆయన ప్రారంభోత్సవం చేసారు. ఆతర్వాత అదే గ్రామంలో నివసిస్తున్న భూక్య భిక్షాలు, భూక్యా బాంగ్యా ఇళ్ళకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్ళి గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్‌ల ఉచిత కరెంట్ జీరో బిల్లు స్వయంగా తీసి అందచేసారు. అనంతరం నేలకొండపల్లి లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ఆవరణ నందు రూ.12కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు వసతులు, వసతి గృహాల సముదాయంకు ఆయన ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఆయా సభలలో ముఖ్యఅతిథి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలు అందరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా లబ్ది చేకూరుస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 2గ్యారెంటీలను అమలు చేసామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 18కోట్ల ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు ఆయన చెప్పారు. ఈ నెల 11వ తేదీన భద్రాచలంలోని రామయ్య సన్నిధిలో ఇందిరమ్మ ఇళ్ళ పథకంను ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. మెదటి విడతగా ఇంద్ల స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు చొప్పున నియోజకవర్గంకు 3,500 ఇండ్లు మంజూర్ చేస్తామని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మోడల్ డిగ్రీ కళాశాలను రాష్ట్రంలో ఉత్తమమైన డిగ్రీ కళాశాలగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక సమస్యలను వీలైనంత వరకు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, పురావస్తుశాఖ ఏడి నర్సింగ్‌నాయక్, జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీరామ్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ , జిల్లా గ్రంథాలయం కార్యదర్శి మంజువాణి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వేణుమనోహర్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ సురేందర్, పిఆర్ఎస్ఈ చంద్రమౌళి, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యామ్‌ప్రసాద్, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో ఎం.ఎర్రయ్య, మండల తహసీల్దార్ టి.గోరేశంకర్, ఆర్ఐ ఏ.మధుసూదనరావు, మండల ఏఇ దేశబోయిన అరుణకుమారి, స్థానిక గ్రంథాలయశాఖ అధికారి భూక్య బాబు, విద్యుత్ఏఈ కే.రామారావు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డ బొంధయ్య, దోసపాటి కల్పన, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు ఎంబి స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వంగవీటి నాగేశ్వరరావు, చెరువు స్వర్ణ, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, కడియాల శ్రీనివాసరావు, ఎస్‌కే.సుభానీమియా, ఎనికె జానకిరామయ్య, లక్కం ఏడుకొండలు, గూడవల్లి రామబ్రహ్మం, డి.అంజిరెడ్డి, జెర్రిపోతుల అంజనీ, బచ్చలకూరి నాగరాజు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, శ్రీను పాల్గొన్నారు.



# శ్రీ భగవాన్ సత్యసాయి సంస్థల సేవలు అమోఘం

విద్యా,వైద్య రంగాలపై సత్యసాయి సంస్థ సేవలు
ప్రశాంతి నిలయం ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

సత్తుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త : శ్రీ భగవాన్ సత్యసాయి సంస్థలు దేశ నలుమూలాలా ప్రజలకు చేస్తున్న సేవలు అమోఘమని వ్యవసాయశాఖ, జౌళి, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి రాజపాపయ్య వీధిలో శ్రీ భగవాన్ సత్యసాయిబాబా ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భగవాన్ సత్యసాయి ప్రశాంతి సేవా నిలయాన్ని మంత్రి తుమ్మల మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ కరువు ప్రాంతంగా ఉన్న రాయలసీమ ప్రాంతలైన కడప, కర్నూల్, అనంతపురం జిల్లాలను రత్నాల సీమగా చేయాలని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అనే వారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న జిల్లా ప్రజలకు ఆనాడు స్వామి జీవించి ఉండగా రూ. 300 కోట్లు విడుదల చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అనంతపురం జిల్లా పుట్టపర్తిలోని సత్యసాయి ప్రశాంతి నిలయానికి ఎలా పేరుందేదో అదే విధంగా సత్తుపల్లిలో కూడా ప్రశాంత నిలయంకు అంత పేరుండే విధంగా సాయి సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని తుమ్మల అన్నారు. భగవాన్ సత్యసాయి జీవించి ఉన్న కాలంలో జరిగిన సేవా కార్యక్రమాలు నేడు మనముందు స్వామి లేకపోయినా ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయి సంస్థ ట్రస్టీలు చేస్తున్న సేవలు స్వామి మహిమకు నిదర్శనమని మంత్రి తుమ్మల అన్నారు. తాను మంత్రిగా ఖమ్మం జిల్లాలోని సత్యసాయి సంస్థలకు చేతనైనంత వరకు సహాయ, సహకారాలు అందిస్తానని ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు గాదె సత్యం, స త్యసాయి సెంట్రల్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, సంస్థ జిల్లా అధ్యక్షులు సుధాకర్‌లు చేస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి తుమ్మల అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలోని ప్రతి గ్రామానికి భగవాన్ సత్యసాయి స్వామి తాగునీటిని అందించిన ఘనత స్వామికే దక్కుతుందని సత్యసాయి సంస్థ ట్రస్టీ బాధ్యులు రత్నాకర్, సుధాకర్‌లు అన్నారు. 2011 వ సంవత్సరంలో స్వామి దేహాన్ని విడిచినప్పటికీ దేశ , విదేశాల్లో సైతం సత్యసాయి సంస్థలు సేవలందిస్తూ వస్తున్నాయని, ప్రజలకు చేసే సేవలను గుర్తించి అనంతపురం జిల్లాను సత్యసాయి జిల్లాగా చేయడం జరిగిందని ఈ సందర్భంగా ట్రస్టు బాధ్యులు రత్నాకర్, సుధాకర్‌లు అన్నారు. సత్యసాయి సంస్థ బాధ్యులకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానందలు అన్నారు. ప్రశాంత నిలయం నిర్మాణానికి గ్రామ ప్రముఖులు స్వర్గీయ తుల్లూరి ప్రసాద్ స్థలాన్ని వితరణ ఇవ్వగా, అట్టి స్థలం డ్యాకుమెంట్ కాపీలను ఆయన సతీమణి మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే డా. రాఘమయిల ఆధ్వర్యంలో సత్యసాయి ట్రస్టు బాధ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, శ్రీ సత్యసాయి సేవా సంస్థ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, వసతి గృహాల్లో నాణ్యమైన వస్తువులు సరఫరా

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్



భద్రాచలం, ప్రభాతవార్త : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 55 ఆశ్రమ పాఠశాలలు, 21 వసతి గృహాలు, మూడు బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించడానికి నాణ్యమైన పదికాలాల పాటు పనికి వచ్చే సామాగ్రిని టెండర్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసి సరఫరా చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో పాఠశాలలకు, వసతి గృహాలకు, బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు, సరఫరా చేసే సామాగ్రి యొక్క టెండర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. హనుమకొండ, హైద్రాబాద్, భద్రాచలం నుండి ఆరుగురు టెండర్‌దారులు సరఫరా చేసే వస్తువుల యొక్క శాంపిల్స్‌ను పరిశీలించి, నాణ్యమైన వస్తువులను టెండర్‌దారులు తక్కువ కోడ్ చేసిన ఏజెన్సీలకు ఈ యొక్క వస్తువులు సరఫరా చేసే బాధ్యతను అప్పగించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి వస్తువు యొక్క గేజ్‌ను పరిశీలించి వంట చేసే బోగాణాలు, సాంబారు గంటెలు, బకెట్లు, డిష్‌లు జగ్గులు, దాల్‌కుక్కర్‌లు, ఇడ్లీ మేకర్, గ్రైండింగ్, గ్యాస్, స్టవ్, ఐరన్ గడ్డపారలు, పారలు, బొచ్చెలు, గొడ్డలి, అల్యూమినియం బోగానాస్, డ్రైవింగ్ కీనర్స్ సంబంధించిన సామనులను యూనిట్ అధికారులు, ఏటిడివోల సమక్షంలో పూర్తి స్థాయిలో పరిశీలించి అతి తక్కువ రేటుకు చూపిన ఏజెన్సీల నుండి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. వస్తువుల సరఫరా చేసే ఏజెన్సీ దారులు శాంపిల్స్ ప్రకారం చూపిన వస్తువులను మాత్రమే ఆశ్రయ పాఠశాలకు, వసతి గృహాలకు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు సరఫరా చేయాలని, వస్తువులు నాసిరకంగా సరఫరా చేశారని ఐటీడీఏలు కానీ ఏటిడిఏలో గాని, వార్డులపై గాని ఫిర్యాదు చేస్తే సంబంధిత ఏజెన్సీ దారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటూ ఇంకా ఎప్పుడు వార్డు గాని,ఫిర్యాదు చేస్తే సంబంధిత ఏజెన్సీదారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటూ, ఇంకా ఎప్పుడు ఎక్కడ టెండర్‌లు దాఖలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డీఎం జీసీసీ విజయ్‌కుమార్, ఏటిడివోలు జహీరుద్దీన్, నర్సింగరావు, చంద్రమోహన్, రూపాదేవి, కార్యాలయం సిబ్బంది ప్రమీణభాయ్, రమణమ్మ, ఏజెన్సీ దారులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డులో ఆధార్‌నెంబర్ తప్పులుంటే దరఖాస్తుచేయండి

ఖమ్మం ప్రభాతవార్త:- జిల్లాలో రేషన్‌కార్డులు లబ్దిదారులు తమ రేషన్‌కార్డుల్లో కుటుంబ సభ్యుల్లోని ఎవరైనా తమ ఆధార్‌కార్డు నెంబరు తప్పుగా వచ్చినట్లయితే వాటిని సవరించేందుకు వెసులుబాటు కల్పించినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్‌కార్డుల్లో పేరు నమోదై ఉండి వారి ఆధార్ నెంబరు తప్పుగా ముద్రించబడి ఈ-కేవైసి పొందలేని లబ్దిదారులు వెంటనే నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా పౌరసరఫరాల శాఖను సంప్రదించి ఒరిజినల్ ఆధార్‌కార్డు, దానికి సంబంధించిన జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని అటువంటి వారికి రేషన్‌పొందేందుకు వెసులుబాటు ఉంటుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.